

మల్లాపూర్ డిసెంబర్ 02,ప్రజాజ్యోతి:
మల్లాపూర్ మండలంలోని కుస్తాపూర్ గ్రామ రాజకీయాల్లో ఉపసర్పంచ్ పదవి మరోమారు కీలకంగా మారింది. సర్పంచ్ స్థానంతో పాటు గ్రామ పాలనలో అత్యంత ప్రభావం చూపే ఉపసర్పంచ్ పోస్టును దృష్టిలో పెట్టుకుని నేతలు వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నట్టు గ్రామస్థులు వ్యాఖ్యానిస్తున్నారు.స్థానిక సంస్థల ఎన్నికల దగ్గర పడడంతో బీఆర్ఎస్ గ్రామశాఖలో కీలక పాత్ర పోషిస్తున్న ఒక నాయకుడు తన పదవి నుండి తప్పుకుంటున్నట్టు మండల అధ్యక్షుడికి వినతిపత్రం సమర్పించడం గ్రామ రాజకీయాల్లో కొత్త చర్చలకు దారి తీసింది.సర్పంచ్ అభ్యర్థి ఎంపికపై పార్టీ కేడర్‌లో ఇప్పటికే నెలకొన్న అసంతృప్తి మధ్య ఈ రాజీనామా ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుంది.

మిగతా 11లో...




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి

బుధవారం 03-11-2025 పేజీలు : 11


# అధికారమే లక్ష్యంగా
# పావులు కదిపిన పార్టీలు





- గ్రామశాఖకు రాజీనామా
- ఉపసర్పంచ్ పదవికి ఉత్సాహంగా.?
- రాజీనామా లేకతో రాజకీయాల్లో కొత్తమలుపు

## ఇన్సూరెన్స్ డబ్బుల కోసం అన్ననే హతమార్చాడు

- పక్కా ప్లాట్ తో అన్నకు ఇన్సూరెన్స్ - అన్నను హతమార్చి ప్రమాదకంగా చిత్రీకరణక
- రామడుగు మండలంలో దారుణ ఘటన




రామడుగు,నవంబర్02 (ప్రజా జ్యోతి) : ఇన్సూరెన్స్ డబ్బుల కోసం ఏకంగా అన్ననే హతమార్చిన దారుణ ఘటన రామడుగు మండలంలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రామడుగు మండల కేంద్రానికి చెందిన మామిడి నరేష్ వ్యాపారంలో, షేర్ మార్కెట్లో ఇన్వెస్ట్ చేసి నష్టపోయాడు.

మిగతా 6లో...



## నెల రోజులలో బోధన పద్ధతుల్లో మార్పు కనిపించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- అకాడమిక్ ప్యానెల్ బృందాల పాఠశాలల పరిశీలన పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), డిసెంబర్-02:
ప్రభుత్వ పాఠశాలలో నెల రోజులలో బోధన పద్ధతులలో మార్పు కనిపించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం  సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అకాడమిక్ ప్యానెల్ బృందాల పాఠశాలల పరిశీలన పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

మిగతా 7లో...

# బీజేపీ,బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక

**వేములవాడ డిసెంబర్ 2 ప్రజాజ్యోతిః**
రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం దేగావత్ తండా (ఉమ్మడిమానాలపరిధిలో)బీజేపీ,బిఆర్ఎస్పార్టీలకుచెందినకుసుం లోత్‌బీరయ్య,గుగులోత్‌బాలు,బిక్యా,రాజు,లక్క,తిరుపతి,,భీమ,గజన్ లాల్,ప్రభాస్,పవన్,తిరుపతి,విజయ్ లతో పాటు సుమారు 30 మంది మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చూసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగి%శీ%దన్నారు..ఉమ్మడి మానాల పరిధిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని



చేస్తున్నామని తెలిపారు.

# తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడడమే జాగృతి లక్ష్యం

## జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్

**చొప్పదండి, డిసెంబర్ 2 ( ప్రజా జ్యోతి):**
గత 20 సంవత్సరాలుగా తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడడం లక్ష్యంగా జాగృతి పనిచేస్తున్నదని జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. చొప్పదండిలో మంగళవారం మండల ఇంచార్జ్ రంగరవేణి లక్ష్మణ్ ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చెందిన డాక్టర్ మమతా రెడ్డి తో పాటు పలువురు జాగృతిలో చేరారు. వీరికి జిల్లా అధ్యక్షుడు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జాగృతిలో చేరిన వారిలో రామచంద్ర రెడ్డి, మేకల అరుణ్, గోగులకొండ మధు, గోగులకొండ మహేందర్, గొల్లపల్లి రమేష్, బోడ రాకేష్ రెడ్డి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గం లో జాగృతి బలోపేతానికి పలువురు నాయకులు ముందుకు రావడం ఆహ్వానించదగ్గ విషయమని అన్నారు. త్వరలోనే అన్ని స్థాయిల్లో కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. నియోజకవర్గంలో జాగృతికి బలమైన నిర్మాణం ఉందని, కవితక్క చేపట్టిన జనంబాట కార్యక్రమం అనంతరం ప్రజలు తమ సమస్యల పరిష్కార వేదికగా భావిస్తున్నారని చెప్పారు. జాగృతి దృష్టికి ప్రజలు



ఇప్పటికే అనేక సమస్యలను తీసుకువచ్చారని, కవితక్క వాటన్నిటికీ పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణతో సంబంధిత శాఖల దృష్టికి తీసుకు వెళ్తున్నారని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, తదితర అధికారుల దృష్టికి తీసుకుపోయి వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల తిరుపతి, ఆదివాసి విభాగం జిల్లా అధ్యక్షుడు కుతాడు శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు చంటి శ్రీనివాస్, చొప్పదండి మండల అధ్యక్షుడు పిట్టల సత్యం తదితరులు పాల్గొన్నారు.

# బొప్పాపూర్ పీఎం శ్రీ స్కూల్లో వ్యవసాయ బోధన విద్య ప్రారంభం

## ప్రధానోపాధ్యాయురాలు మధుమాలతి

**ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 1 ప్రజా జ్యోతి :**
ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ పీఎం శ్రీ స్కూల్లో రెండు వృత్తి విద్యా కోర్సుల్లో ఒకటి వ్యవసాయ విద్యా రెండోది మార్కెటింగ్ పై విద్యార్థులకు 220 క్లాసులు నిర్వహిస్తారు. అనంతరము ప్రాజెక్టు వర్క్ నేర్పిస్తారు. సోమవారం రోజు పాఠశాలలో వ్యవసాయ విద్య పైన పాఠశాల ఆవరణలో భూమి పూజ నిర్వహించారు పాఠశాల విద్యార్థుల చేత వ్యవసాయ మెలకువలు అవగాహన వ్యవసాయ పద్ధతులపై క్లాసులు నిర్వహించిన అనంతరము విద్యార్థుల చేత ఫీల్డ్ వర్క్ నిర్వహించుట కొరకు వ్యవసాయ ఆధారిత పంటల లో పూల ,మొక్కల పండ్ల ,ఆకుకూరల వాటిపైన బోధన




నిర్వహిస్తామని ఇన్స్పెక్టర్ సంగీత తెలిపారు. ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి ఫిజికల్ డైరెక్టర్ అక్బర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగల్ విండో చైర్మన్ కృష్ణారెడ్డికి "నీలకంఠ"సమాజ ఆత్మీయ సన్మానం

**ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 2( ప్రజా జ్యోతి):**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సింగిల్ విండో చైర్మన్ గుండారం కృష్ణారెడ్డి సహకార సంఘం అందించినందుకు ఉత్తమ సహకారం సంఘంగా ఎన్నికైనందుకు నీలకంఠ సమాజం సంఘ సభ్యులు తమ ఆత్మీయ సన్మానాన్ని నిర్వహించి అభినందనలు తెలిపారు. బ్యాంకులో మరింత సేవలందించాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అనంతరము సన్మానించి మెమొంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మ శంకర్, తుమ్మ చంద్రబాబు ,కాలువల నరసింహులు, బంటు బాలయ్య, చింత రాజలింగం, కాల్వ సతీష్ కుమార్



,కాల్వ నర్సింలు, తుమ్మ రాజమౌళి ,తుమ్మ రాజేందర్ పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను నిర్మూలిద్దాం

## పెద్దపల్లి జిల్లా మహిళా సాధికారిత కేంద్రం సమన్వయకర్త డా. దయా అరుణ, జెండర్ స్పెషలిస్ట్ జె. సుచరిత




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,, డిసెంబర్ 2, (ప్రజా జ్యోతి):**
బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి కుటుంబం, ప్రతి గ్రామం చురుకుగా స్పందించాలని పెద్దపల్లి జిల్లా మహిళా సాధికారిత కేంద్రం సమన్వయకర్త డా. దయా అరుణ, జెండర్ స్పెషలిస్ట్ జె. సుచరిత పిలుపునిచ్చారు. పెద్దపల్లి శాంతినగర్‌లోని న్యూ బెలీవర్ చర్చిలో జిల్లా మహిళా సాధికారిత కేంద్రం ఆధ్వర్యంలో "బాల్య వివాహాల నిర్మూలన" అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భవిష్యత్తులో బాలలు ఉన్నత స్థాయికి చేరాలంటే చిన్న వయస్సులో వివాహాలు చేయించడం మానుకోవడం, విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడం అత్యంత కీలకమని వారు సూచించారు. ఈ సందర్భంగా లింగ వివక్షత, బాలల హక్కులు, ఉన్నత విద్య ప్రాముఖ్యత, పోక్సో చట్టం, సఖి సేవలు, అత్యవసర టోల్‌ఫ్రీ నంబర్లు 1098, 181, 112, 14567, 155326 గురించి పాల్గొన్న వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ డేనియల్, కృపారావు, ప్రభాకర్ రావు, నీలం, రాజు తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సభ్యునిగా కాంగ్రెస్ నేత ఏకగ్రీవ ఎన్నిక

**కోనరావుపేట: డిసెంబర్.02(ప్రజా జ్యోతి):** కొనరావుపేట మండలం



పల్లిమక్త గ్రామ పంచాయతీ 8 వ వార్డు సభ్యునిగా కాంగ్రెస్ నేత వాసంపెల్లి శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా ఎన్నికైన శ్రీనివాస్ ప్రజా సమస్యలపై చిత్త శుద్ధితో కృషి చేస్తానని సూచించారు నా ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన వార్డు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళ భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు

## - జిల్లా షీ టీమ్

**ముస్తాబాద్,డిసెంబర్ 2( ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా షీ టీమ్




ప్రతిరోజూ విద్యాసంస్థలు, మహిళలు పని చేసే ప్రదేశాలను సందర్శిస్తూ మహిళ భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. గుడ్ టచ్%-%బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో చట్టం, షీ టీమ్ సేవలు, మహిళా చట్టాలపై విద్యార్థులు మరియు మహిళలకు అవగాహన కల్పిస్తోంది.గత నెలలో జిల్లాలో వేధింపులకు పాల్పడిన 2 మందిపై ఎఫ్ ఐ ఆర్ లు, మరో 2 మందిపై పెట్టి కేసులు నమోదు చేసి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను షీ టీమ్ బృందం సందర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించింది. వేధింపులు ఎదురైతే నిర్భయంగా షీ టీమ్ నంబర్ 87126 56425 కు ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని అధికారులు పేర్కొన్నారు. సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో మాట్లాడకూడదని, వ్యక్తిగత వివరాలు ఎవరికీ పంపకూడదని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఏఎస్ఐ ప్రమీల, వీరయ్య, ఇతర సిబ్బంది శ్రీలత, ప్రియాంక, శ్రీనివాస్‌తో పాటు పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ హరిత రేటింగ్‌లో ముస్తాబాద్ కేజీబీవీకి ఫైవ్ స్టార్

**ముస్తాబాద్,డిసెంబర్ 2( ప్రజా జ్యోతి ):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ( కే జి బి వి ) స్వచ్ఛ హరిత విద్యాలయ రేటింగ్‌లో ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించింది.జాతీయ స్థాయి 2025%-%26 సంవత్సరానికి గాను జిల్లాలోని 650 పాఠశాలల్లో ఉత్తమ ప్రతిభ కనబరుచుతూ ముస్తాబాద్ కేజీబీవీ రాష్ట్ర స్థాయికి ఎంపికై ప్రత్యేక గుర్తింపుతెచ్చుకుంది.ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జై శ్రీలత జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.



## బాలబాలికలు ఆత్మస్థైర్యాన్ని కలిగి ఉండాలి

**చొప్పదండి, డిసెంబర్ 2 ( ప్రజా జ్యోతి):** విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ఉండాలని, మత్తు పదార్థాలకు, ఫోన్లకు దూరంగా ఉండి చదువుకోవాలని పలురు వక్తలు సూచించారు. చొప్పదండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం స్నేహిత కార్యక్రమంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మోహన్, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ప్రధానోపాధ్యాయులు జలీల్ మాట్లాడుతూ ఎలాంటి పరిస్థితుల్లోనైనా ఎదుర్కొనే ధైర్యాన్ని విద్యార్థులు కలిగి ఉండాలని, బాల ,బాలికలు ఆత్మ రక్షణ విద్యను నేర్చుకోవాలని కోరారు. ప్రభుత్వం కల్పించిన అన్ని సౌకర్యాలను ఉపయోగించుకొని విద్యలో రాణించాలని అన్నారు. ఏఈఓ రమ్యజ్యోత్స్న స్నేహిత కార్యక్రమం పై విద్యార్థినీ, విద్యార్థుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సురేందర్, కమ్యూనిటీ హెల్త్ అధికారి వెంకటస్వామి, ఐసిడిఎస్ సూపర్వైజర్ సంతోషిని, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.




## నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 2( ప్రజాజ్యోతి):** గ్రామపంచాయతీ ఎన్నికల నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం గ్రామపంచాయతీ ఎన్నికల నోడల్ అధికారులతో ఇప్పటివరకు తీసుకున్న చర్యలు, పోలింగ్ వరకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకూతావివ్వకుండా,పారదర్శకంగా సజావుగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికలకు అవసరమైన అన్ని మెటీరియల్స్ సిద్ధంగా ఉండాలన్నారు. మొదటి విడత పోలింగ్ డిసెంబర్ 11న ,రెండవ విడత పోలింగ్ డిసెంబర్ 14 న, మూడో విడత పోలింగ్ డిసెంబర్ 17న జరగనున్న దృష్ట్యా పిఓ ,ఏపిఓలకు, సూక్ష్మ పరిశీలకులకు మరోసారి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. నోడల్ అధికారులు అవసరమైతే వారి కార్యాలయం నుండి లేదా ఇతర సిబ్బందిని సహాయకులుగా నియమించుకోవాలన్నారు. ఈ సందర్భంగా బ్యాలెట్ పేపర్ల ముద్రణ, మెటీరియల్ మేనేజ్మెంట్, ఎన్నికల సిబ్బంది, జోనల్ అధికారుల నియామకం గురించి చర్చించారు.ఎక్కడా అలసత్వానికి తావివ్వవద్దని, ఎన్నికల పట్ల ఎవరైనానిర్లక్ష్యం వహిస్తే ఎన్నికల నియమాల ప్రకారం కఠిన చర్యలు ఉంటాయన్నారు. నోడల్ అధికారులు మరోసారి ఎన్నికల నియమ, నిబంధనలను క్షుణ్ణంగా సరిచూసుకొని పొరపాట్లు దొర్లకుండా విధులు నిర్వహించాలని ఆదేశించారు.సమావేశంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, పంచాయతీ ఎన్నికల నోడల్ అధికారులు పాల్గొన్నారు.




# జాతీయ కార్యక్రమాల అమలుపై డీఎంహెచ్ఓ సమీక్ష

**సుల్తానాబాద్ డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. వాణిశ్రీ మంగళవారం గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం గర్రెపల్లి, కొలనూర్, ఓదెల పీహెచ్‌సీల వైద్య సిబ్బంది, ఏఎన్‌ఎమ్‌లు, ఆశా కార్యకర్తలతో పర్యవేక్షణసమీక్ష సమావేశం నిర్వహించి, వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిపై వివరాలు సేకరించారు.ఈ సందర్భంగా డాక్టర్ బి. వాణిశ్రీ మాట్లాడుతూ ఈ నెల థీమ్ అప్పుడే పుట్టిన శిశు సంరక్షణ పై ఆశా కార్యకర్తలకు స్పష్టమైన అవగాహన కల్పించారు. పుట్టిన వెంటనే ముర్రు పాలు పట్టించడం, కంగారు విధానంలో శిశువును వెచ్చగా ఉంచడం, తప్పనిసరిగా టీకాలు వేయడం, ప్రమాద సూచనలను తల్లులకు వివరించడం కీలకమని సూచించారు.అలాగే గర్భిణీలు ఎర్లీ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, తొలి రెండు ఏఎన్‌సీ పరీక్షలను స్థానిక పీహెచ్‌సీల్లో, మూడోనాల్గవ పరీక్షలను సుల్తానాబాద్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించాలని ఆదేశించారు. గర్భిణీల రవాణా కోసం 102 సేవలను వినియోగించాలని సూచించారు.గ్రామాల వారీగా జ్వరాల సర్వే తప్పనిసరి చేయాలని, ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని, తగ్గని దగ్గు జ్వరం ఉన్న వారిని వెంటనే స్పూటం పరీక్షలకు పంపించి క్షయవ్యాధి నిర్ధారణ చేయాలని ఆమె పేర్కొన్నారు. చిన్నపిల్లలలో డ్యూ లిస్ట్ ప్రకారం 100 శాతం టీకాలు పూర్తి చేయాలని, ఏ పిల్లవాడూ టీకా మిగలకుండా చూడాలని సూచించారు. వైద్య సిబ్బంది సమయపాలనలో రాజీ పడకూడదని ఆమె స్పష్టం చేశారు.సమీక్ష కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ ఆర్. రాజమౌళి, డాక్టర్ బి. శ్రీరాములు, డాక్టర్ కె.వి. సుధాకర్ రెడ్డి, డాక్టర్ బి. కిరణ్‌కుమార్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ ఉదయ్, జిల్లా డేటా మేనేజర్ మహేందర్, డిపిఏఎంఓ దేవి సింగ్, డిపిసీ తీట్ల రాజేశం తదితర అధికారులు, సూపర్వైజర్లు, ఏఎన్‌ఎమ్‌లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహా ధర్నా ఎవరికోసం ఎందుకోసం

### మీ వైఫల్యాలను ప్రభుత్వంపై నెట్టాలని చూస్తున్నారా -డబ్ల్యూజేఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్

**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 2( ప్రజాజ్యోతి):** తమ అసమర్ధతను, వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు కొందరు జర్నలిస్టుల సమస్యలపై భారీ ధర్నా పేరుతో కొత్త నాటకాలకు తెరతీసారని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్ ఆరోపించారు. వాస్తవానికి ఈ నాయకుల కారణంగానే రాష్ట్రంలోని మెజారిటీ జర్నలిస్టులు ప్రభుత్వానికి దూరమయ్యే పరిస్థితులు నెలకొన్నాయని చెప్పారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ప్రభుత్వానికి మధ్య అగాదం పెంచిప్రస్తుతం దానిని తమ ప్రయోజనాలకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. మంగళవారం కరీంనగర్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా కార్యాలయంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో రెండేళ్లుగా జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు రాకపోవడానికి కారణాలు, కారకులు ఎవరని ప్రశ్నించారు.అక్రిడిటేషన్ విధివిధానాలు నిర్ధారించడానికి ప్రభుత్వం నియమించిన కమిటీ ఇంతకాలం ఏం చేసిందని? ప్రశ్నించారు.అక్రిడిటేషన్ విధివిధానాల రూపకల్పన పూర్తయిందా? సంబంధిత నివేదిక ప్రభుత్వానికి సమర్పించారా? సమర్పిస్తే ప్రభుత్వమే కాలయాపన చేస్తుందా? వీటికి సమాధానాలు చెప్పాల్సిన బాధ్యత రూపకల్పన కమిటీకి చైర్మన్గా ఉన్న వ్యక్తిపై ఉందన్నారు. తమ వైఫల్యాలను ప్రభుత్వంపై రుద్దేందుకు సంఘాల పేరుతో కొందరు ఆడుతున్న కపటనాటకాలను జర్నలిస్టు సమాజం గమనిస్తూనే ఉందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం విషయంలో సమాచార శాఖ వైఫల్యం చెందిందని, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్న వ్యక్తులు మాట్లాడడం, ప్రభుత్వ చలువతో అధికారంలోకి ఉండి అదే ప్రభుత్వం పై ధర్నాలకు ప్రోత్సహించడం కన్న విడ్డూరం మరొకటి ఉండబోదన్నారు.మీడియా అకాడమీ నిర్దిష్టమైన లక్ష్యాలతో ఏర్పడిందని, దానికి చైర్మన్ గా నియమించే వ్యక్తులకుఆ బాధ్యతలు కాకుండా సమాచార శాఖ నిర్వహించే బాధ్యతలు కూడా అప్పగించడం ప్రస్తుత దుస్థితికి కారణమని ఆయన అన్నారు.ఇకపై మీడియా అకాడమీకి నియమించే వ్యక్తులను కేవలం అకాడమీ పనులకే పరిమితం చేయాలని డిమాండ్ చేశారు.ప్రజాహితం కోసం ప్రభుత్వం చేస్తున్న పనులకు తెలంగాణ జర్నలిస్టుల మద్దతు కూడ కట్టడంలో వైఫల్యం చెందిన కొందరు నాయకులు ఒకటి రెండు నెలల్లో ముగియబోతున్న తమ పదవులు కాపాడుకునేందుకు కొత్త వేషాలతో ముందుకు వస్తున్న విషయాన్ని రాష్ట్రంలోని జర్నలిస్టులు గమనించాలన్నారు. అలాంటి వ్యక్తులు జర్నలిస్టు సంఘాల కంటే, డ్రామా కంపెనీలు నడుపుకుంటే బాగుంటుందని సూచించారు.ఈ సమావేశంలో డబ్ల్యుజేఐ జిల్లా అధ్యక్షుడు దారం జగన్నాథరెడ్డి, ప్రధాన కార్యదర్శి గుడాల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు మొగురం రమేష్, కోశాధికారి చిటుమల్ల మహేందర్ పాల్గొన్నారు.




# ప్లాస్టిక్ వినియోగం మానేద్దాం - లోటస్ పాండ్ విద్యార్థుల సందేశం

**జమ్మికుంట, డిసెంబర్ 2 ( ప్రజాజ్యోతి ):** పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచే ఉద్దేశంతో జమ్మికుంట పట్టణంలోని లోటస్ పాండ్ పాఠశాల విద్యార్థులు మంగళవారం ఒక ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. “ప్లాస్టిక్ వాడకాన్ని మానేద్దాం %-% పర్యావరణాన్ని కాపాడుకుందాం” అనే నినాదాలతో ఈ ర్యాలీ స్థానిక ప్రజల దృష్టిని ఆకర్షించింది.. విద్యార్థులు స్వచ్ఛ పర్యావరణం కోసం ప్లాస్టిక్ బ్యాగ్‌లకు బదులుగా పర్యావరణ హితమైన జూట్ బ్యాగులు, కాగిత సంచులు వాడాలని కోరుకున్నారు. ప్లాస్టిక్ వల్ల నేల, నీరు, వాయువులు కలుషితమవుతున్నాయి, జీవవైవిధ్యం నాశనమవుతోందని వారు పోస్టర్లు, ప్లకార్డుల ద్వారా సందేశాన్ని అందించారు. పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు మాట్లాడుతూ.. పినాకిల్ ప్లస్ అకాడమిక్ విద్యా బోధనలో భాగంగా చిన్న వయస్సులోనే విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యం పెంపొందించడం అత్యంత అవసరమని, ఈ కార్యక్రమం ద్వారా పట్టణంలో మంచి సందేశం వెళ్లిందని తెలిపారు. ప్లాస్టిక్ వాడకం ద్వారా జరిగే అనర్థాలు విద్యార్థులకు తెలుస్తాయని వారి కుటుంబంలో కూడా ప్లాస్టిక్ వాడటం వల్ల వచ్చే నష్టాలను కుటుంబం లో తెలియజేస్తూ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.. ఈ కార్యక్రమంలో పినాకిల్ ప్లేస్ అకాడమీకి ఇంచార్జ్ పుల్లూరి రాజ్యలక్ష్మి, అజర్ పాషా, టి పి టి ఎల్ ఏ అధ్యక్షుడు రహమాన్ ఖాన్, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# మన్నెంపల్లి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన సుధగోని శారద లక్ష్మీనారాయణ గౌడ్

**తిమ్మాపూర్ డిసెంబర్ 2 ( ప్రజాజ్యోతి ):**
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన సుధగోని శారద లక్ష్మీనారాయణ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో తిమ్మాపూర్ మండల ఎంపీపీగా, అలాగే సింగిల్ విండో చైర్మన్ గా మండలం లో గ్రామపంచాయతీ లో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని మన్నెంపల్లి గ్రామాభివృద్ధికి తోడ్పడుతామని తెలిపారు. సేవ చేసేందుకు అవకాశం ఇవ్వాలని గ్రామ ప్రజలను కోరారు.



# కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీ లోకి చేరిన... మర్తనపేట సర్పంచ్ అభ్యర్థి

**కొనరావుపేట: డిసెంబర్.02(ప్రజా జ్యోతి):**
కొనరావుపేట మండలం మర్తనపేట గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి కాలకోట భాగ్య చంద్రయ్య కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీ లోకి 15 మంది కార్యకర్తలతో కలిసి మంగళవారం చేరారు. వారికి మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, సీనియర్ నాయకులు రాఘవరెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. వారి వెంట గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్,ప్యాక్స్ డైరెక్టర్ శ్రీనివాస్, నాయకులు అరె మహేందర్ తదితరులు ఉన్నారు.



# మూడో విడత నామినేషన్‌కు సిద్ధం కేంద్రాలను పరిశీలించిన

## ఎంపీడీవో దివ్య దర్శన్ రావు

**సుల్తానాబాద్ డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి):**
స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మూడో విడత నామినేషన్ ప్రక్రియను పారదర్శకంగా, ఎటువంటి అంతరాయం లేకుండా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు తెలిపారు. మంగళవారం మండలంలోని నారాయణపూర్, సాంబయ్యపల్లి, గర్రెపల్లి, అయితేరాజుపల్లి, గట్టపల్లి, కనుకుల, రేగడి మద్దికుంట గ్రామాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను ఆయన ప్రత్యక్షంగా సందర్శించి పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల వద్ద నీటి సదుపాయం, చెయర్లు, టేబుళ్లు, షెడ్లు, దిశా నిర్దేశక బోర్డులు, భద్రతా ఏర్పాట్లు సహా అన్ని అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో వెల్లడించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు మాట్లాడుతూ,నామినేషన్ ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా, పారదర్శక వాతావరణంలో



నిర్వహించేందుకు పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోండి అని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్శనలో ఎంపీ ఓ సమ్మిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు మంగారెడ్డి, స్వప్న, మంగ , రవీందర్ రెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రణాళిక ప్రకారం చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి

## ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్-బోయినపల్లి మోడల్ స్కూల్ లో ఆకస్మిక తనిఖి



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి ):**
ప్రతి విద్యార్థి ప్రణాళిక ప్రకారం చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. బోయినపల్లి మోడల్ స్కూల్ లో మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు, విద్యాలయం ఆవరణ, మధ్యాహ్న భోజనం మెనూ, తయారీని పరిశీలించారు. మెనూ ప్రకారం ఈ రోజు ఏ ఆహార పదార్థాలను సిద్ధం చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని నిర్వాహకులకు సూచించారు. 7 వ తరగతి గదిలో ఇంగ్లీష్ పాఠం కొనసాగుతుండగా, పరిశీలించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రతి రోజూ స్కూల్ కు రావాలని విద్యార్థులకు సూచించారు. సిలబస్ ఫిబ్రవరిలో పూర్తి చేయాలని, వార్షిక పరీక్షలకు సాధన చేయించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులందరూ అన్ని పాఠ్యాంశాలపై పట్టు సాధించాలని, ఇంగ్లీష్ లో అనర్గళంగా మాట్లాడేలా సిద్ధం కావాలని పిలుపు ఇచ్చారు.

# ముస్తాబాద్ రైతు వేదికల్లో ఎన్నికల నామినేషన్లపై సమీక్ష



**ముస్తాబాద్,డిసెంబర్ 2(ప్రజా జ్యోతి) :**
మూడో విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు ముస్తాబాద్ మండల పరిధిలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఎంపీడీవో లచ్చాలు తెలిపారు. మండలంలో సర్పంచ్, వార్డ్ సభ్యుల నామినేషన్ల స్వీకరణ కోసం 6 కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు.( ఒకటి)గూడెం క్లస్టర్: గూడెం, అవునూర్, తూర్కపల్లి, రామలక్ష్మణపల్లి నామపూర్ ( రెండు )క్లస్టర్: నామపూర్, గోపాలపల్లి, రాంరెడ్డిపల్లి, కొండాపూర్( మూడు ) చీకోడ్ క్లస్టర్: చీకోడ్, చిప్పలపల్లి, మొఱ్ఱయిపల్లి( నాలుగు ). ముస్తాబాద్ క్లస్టర్: ముస్తాబాద్, మోహినికుంట, మద్దికుంట( ఐదు )బంధానకల్ క్లస్టర్: బంధానకల్, వేంకట్రావుపల్లి, తెర్లుమద్ది, మొఱ్ఱపూర్( ఆరు )పోతుగల్ క్లస్టర్: పోతుగల్, సేవాలాల్ తండా, గన్నేవారిపల్లి, గూడూరునామినేషన్లు బుధవారం ఉదయం 10.30 గంటలకు ప్రారంభమై సాయంత్రం 5 గంటలకు ముగుస్తాయి. అభ్యర్థితో పాటు మరో ఇద్దరికి మాత్రమే కేంద్రంలోకి అనుమతి ఉంటుందని అధికారులు తెలిపారు. నామినేషన్ కేంద్రాల 100 మీటర్ల పరిధిలో వాహనాల నిలుపుదల నిషేధించడంతో పాటు నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయని తెలిపారు.ఎన్నికల ఖర్చుల వివరాలను అభ్యర్థులు నామినేషన్ తేదీ నుంచి 45 రోజుల్లోపు సమర్పించాలని సూచించారు.

# ఎదురుగట్ల విష్ణు ఆధ్వర్యంలో భాజాపాలో 50 మంది చేరిక

**వేములవాడ నవంబర్ 2(ప్రజాజ్యోతి ):**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండల అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్ ఎర్రం మధు ఆధ్వర్యంలో అనుపురం గ్రామంలో బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఎదురుగట్ల విష్ణు సమక్షంలో దాదాపు 50 మంది మహిళలు యువతీ యువకులు బిజెపి పార్టీలో చేరారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి మరియు మాజీ జిల్లా అధ్యక్షులు శ్రీ ప్రతాప రామకృష్ణ బిజెపి రాష్ట్ర దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్ ఉపాధ్యక్షులు బండ మల్లేశం గోపు బాలరాజు బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# నామినేషన్ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఇంచార్జి కలెక్టర్

**బోయినపల్లిఏఎంసీలోధాన్యంకొనుగోళ్లపరిశీల,**





రాజన్న సిరిసిల్ల ప్రతినిధి డిసెంబర్ - 02 (ప్రజా జ్యోతి): గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ మంగళవారం పరిశీలించారు. బోయినపల్లి లోని ఆర్ఓ కేంద్రంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను తనిఖీ చేశారు. నామినేషన్ తోపాటు అభ్యర్థి నూతన బ్యాంక్ ఖాతా కచ్చితంగా ఉండాలని, అన్ని వివరాలు నింపాలని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రకటించిన తరువాత వారితో ఎన్నికల నియమావళి, వ్యయం వివరాల అందజేతపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.అనంతరం హెల్ప్ డెస్క్ పరిశీలించి, అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. బోయినపల్లి జడ్పీ హై స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని తనిఖీ చేసి, చేయాల్సిన ఏర్పాట్లపై ఎంపీడీఓ కు సూచనలు చేశారు.

**లారీలు అందుబాటులో ఉండాలి:**ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అవసరమైన మేర లారీలు అందుబాటులో ఉండాలని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారిని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. బోయినపల్లి మండల కేంద్రంలోని ఏఎంసీ ఆవరణలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం తేమ శాతం, తూకం తనిఖీ చేశారు. అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రైతులకు అవసరమైన టార్పాలిన్, వసతులు కల్పించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే సమీప రైస్ మిల్లులకు తరలించాలని, ట్యాబ్ ఎంట్రీ వేగంగా పూర్తి చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూడాలని ఆదేశించారు. ధాన్యం నిలువలకు అనుగుణంగా లారీలు అందుబాటులో ఉంచాలని సూచించారు.కార్యక్రమంలో వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చంద్ర ప్రకాశ్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ నారాయణ రెడ్డి, ఎంపీడీఓ జయశీల తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి

**- ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**- ఎన్నికల నామినేషన్ సెంటర్లను సందర్శించిన కరీంనగర్ సీపీ గౌస్ ఆలం**



**చిగురుమామిడి డిసెంబర్ 02(ప్రజా జ్యోతి):**గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేలా ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని కరీంనగర్ సీపీ గౌస్ ఆలం తెలిపారు. మంగళవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంతోపాటు సుందరగిరి,బొమ్మనపల్లి గ్రామ పంచాయతీల వద్ద జరుగుతున్న ఎన్నికల నామినేషన్ సెంటర్లను, పోలింగ్ బూత్ లను కరీంనగర్ సీపీ సందర్శించారు. ఈ సందర్భంగా సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమస్యాత్మక గ్రామాలను గుర్తించి ప్రతి కదలికపై నిరంతర పర్యవేక్షణ ఉండేలా చూడాలన్నారు.గ్రామాల్లో ఎలాంటి అలజడులు లేకుండా పోలీసులు ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి ఓటు హక్కును వినియోగించుకునే వారికి స్వేచ్ఛ కల్పించాలన్నారు. శాంతి భద్రతల విషయంలో మండల పరిస్థితిపై ఎస్సైని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ సిఐ గడ్డం సదన్ కుమార్,చిగురుమామిడి ఎస్సై రేణికుంట సాయికృష్ణ,తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ కార్మికుల భద్రతకు ప్రభుత్వం బీమా కవచం

**సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ చిప్ప రమేష్**




**సుల్తానాబాద్, డిసెంబర్ 02: (ప్రజా జ్యోతి):** మున్సిపల్ కార్మికుల భద్రత, సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం అందిస్తున్న పలు బీమా పథకాలు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయని మున్సిపల్ కమిషనర్ టి. రమేష్ అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ప్రభుత్వం ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని కార్మికులకు వివరాలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పోస్టల్ బ్రాంచ్ మేనేజర్ పి. మోహన్ సాయి ప్రత్యేకంగా హాజరయ్యారు.పోస్టాఫీస్ ద్వారా మూడు కీలక బీమా పాలసీలు అందుబాటులో ఉన్నాయని, వీటి ద్వారా కార్మికులకు సంపూర్ణ భద్రత లభిస్తుందని ఆయన తెలిపారు.?549 ప్రీమియం పాలసీ కింద యాక్సిడెంటల్ డెత్, శాశ్వత అంగవైకల్యం పొందిన వారికి ?10 లక్షల బీమా, అలాగే చేతులు%-%కాళ్లు కోల్పోయిన వారికి కూడ ?10 లక్షలు లభిస్తాయని వివరించారు. అదనంగా వైద్య ఖర్చులకు ?60,000, బాధిత కుటుంబంలోని ఇద్దరు పిల్లల విద్య కోసం ?1 లక్ష, రవాణా ఖర్చులకు ?25,000, అంత్యక్రియల కోసం కూడా సహాయం అందిస్తుందని తెలిపారు.ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (?436 ప్రీమియం) కింద సహజ మరణం సహా ఏ మరణమైనా ?2 లక్షల బీమా లభిస్తుందని, కేవలం ఒక వారంలోనే కుటుంబ సభ్యుల చేతికి డబ్బు చేరే విధంగా ఈ పాలసీ పనిచేస్తుందని వివరించారు. ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన (?20 ప్రీమియం) కింద యాక్సిడెంటల్ బీమాగా ?2 లక్షలు వర్తిస్తుందని చెప్పారు.కార్మికుల కోసం ?549 పాలసీని మున్సిపాలిటీ పూర్తిగా భరిస్తుందని, మిగతా పాలసీల కోసం కార్మికులు కేవలం ?460 చెల్లించి మరింత భద్రత పొందాలని కమిషనర్ సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్, ఏఈ రాజ్‌కుమార్, సిబ్బంది, కార్మికులు, పోస్టల్ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు రాజకీయ పార్టీలు సహకరించాలి

**-శాంతిభద్రతల పరిరక్షణే ప్రధాన ధ్యేయం- ముందస్తు అనుమతి లేని ర్యాలీలు, సభలకు పూర్తి నిషేధం**

**- స్థానిక ఎస్సై సిహెచ్ గణేష్**




**ముస్తాబాద్, డిసెంబర్ 2.( ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా :ముస్తాబాద్ మండలం లో శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయడం, ప్రజా వాతావరణం ప్రశాంతంగా కొనసాగడం, అనవసర గుమికూడడం నివారించడం లక్ష్యంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డిసెంబర్ 01 నుంచి డిసెంబర్ 31 వరకు 30 పోలీస్ యాక్ట్%-%1861 నిబంధనలు అమల్లో ఉంటాయని స్థానిక ఎస్సై సిహెచ్ గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు, ముస్తాబాద్ మండల పరిధిలో ఎవరైనా ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, ర్యాలీలు, బహిరంగ సభలు, భారీ స్థాయి సమావేశాలు నిర్వహించడం కఠినంగా నిషేధమని తెలిపారు. ప్రజా జీవనాన్ని అంతరాయం కలిగించే, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఏ చర్యకైనా చోటిలేదు,అని స్పష్టం చేశారు. అలాగే 30 పోలీస్ యాక్ట్ ఉల్లంఘనలకు చట్టంలో స్పష్టమైన శిక్షలు ఉన్నాయని తెలిపారు. అనుమతి లేకుండా కార్యక్రమాలు చేపట్టిన వారిపై ఎటువంటి మినహాయింపు లేకుండా చర్యలు తీసుకుంటామని, నిబంధనలు ప్రజల భద్రత కోసం పెట్టబడ్డాయని, అందరూ తప్పనిసరిగా పాటించాలి” అని హెచ్చరించారు. ఏ కార్యక్రమం కావాలన్నా ముందుగానే దరఖాస్తు చేసి అనుమతి పొందాలన్నారు. ప్రజల సహకారం వల్లనే శాంతిభద్రతలు నిలుస్తాయని మండల ప్రజలు ప్రజాప్రతినిధులు వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని కోరారు.

# రామగుండంలో కమిషన్ల పాలనప్రతిపక్షాలను బదనాం చేసే కుట్రలు

**మాజీ ఎమ్మెల్యే కోరుకంటి**



**గోదావరిఖని , డిసెంబర్ 2(ప్రజా జ్యోతి):** అటు రాష్ట్రంలో ఇటు రామగుండంలో కమిషన్ల పాలన నడుస్తోందని మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ ఆరోపించారు.మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రశ్నించిన ప్రతిపక్షాలను బద్నాం చేసే కుట్రలు చేస్తున్నారని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఇకపై థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయమని,గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ లు నెలకొల్పుతామని అసెంబ్లీలో చెప్పారని గుర్తు చేశారు.ఈ విషయంపై మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడితే రామగుండంలో హరీశ్ రావు పవర్ ప్లాంట్ వద్దంటున్నారని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి,స్థానిక ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే హరిష్ రావు అడిగిన వాటిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఎన్టీపీసీ యాజమాన్యం ఒక యూనిట్ కు రూ.4.70 పైసలకే ఇవ్వడానికి సిద్ధంగా ఉందని మంత్రివర్గ కేబినెట్ ఇచ్చిన డి.పి.ఆర్ 10,800 కోట్ల ప్రకారం యూనిట్ కు రూ.7.40.పైసలు పడుతుందని, ప్రభుత్వ వైఖరి చేస్తుంటే కమిషన్ల కోసమేనా థర్మల్ పవర్ ప్లాంట్ లు అని ప్రశ్నించారు.రామగుండం దౌర్భాగ్యం,అవినీతి,కూల్చివేతలు మాత్రమేనని ఆరోపించారు.తమ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి కనబడిన వాటిని రోడ్డు వెడల్పు,అభివృద్ధి పేరుతో కూల్చివేస్తూ పోతున్నారని విమర్శించారు.ప్రతిపక్షాలు ధర్నాలు చేస్తే కేసులు పెట్టే పోలీసులు,అధికార పార్టీ నాయకులు మాజీ మంత్రి దిష్టి బొమ్మ దహనం చేస్తే ఎందుకు కేసులు పెట్టడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఇసుక అమ్ముకొని బతుకడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు.విలేకరుల ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కౌశిక హరి,గోపు ఐలయ్య యాదవ్,బాదే అంజలి,గాధం విజయ,కల్వచర్ల కృష్ణవేణి,కవిత సరోజినీ,నూతి తిరుపతి,నారాయణదాసు మారుతి,బుర్ర వెంకటేష్ సట్టు శ్రీనివాస్,కోడి రామకృష్ణ,కిరణ్ జీ,జక్కుల తిరుపతి,నిమ్మరాజుల సాగర్ తిమోతి,గుంపుల లక్ష్మి,గుర్రం పద్మ,కనకలక్ష్మి పాల్గొన్నారు.

# ర్యాలీలు, మైక్‌సిస్టమ్ కోసం అనుమతులు తప్పనిసరి

**– శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించడానికి ప్రజలు సహకరించాలి**

**- డబ్బు, మద్యం, బహుమతుల పంపిణీ నేరం -అభ్యర్థులకు పలు సూచనలు చేసిన ఎస్ఐ: బి. వంశీ కృష్ణ**

**గంగాధర డిసెంబర్ 02:(ప్రజా జ్యోతి):** స్వేచ్ఛాగా,నిష్పక్షపాతంగా,శాంతియుతంగా గ్రామ పంచాయతి ఎన్నికలు నిర్వహించడానికి ప్రతి పౌరుడి సహకారం అవసరం అని మంగళవారం గంగాధర మండల ఎస్ఐ బి.వంశీ కృష్ణ అన్నారు. ఎన్నికల సమయంలో చట్టాన్ని మరియు శాంతిని కాపాడటం అందరి బాధ్యత అన్నారు. అనంతరం మండల ప్రజలకు పలు సూచనలు చేశారు. రాజకీయ కారణాలతో వాగ్వాదాలు, గొడవలు, గుంపుల మధ్య ఘర్షణలు చేయ్యరదన్నారు.ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు డబ్బు, మద్యం, బహుమతులు ఇవ్వడం నేరం అన్నారు. ఇలాంటి చర్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.తప్పుడు వార్తలను లేదా పుకార్లను సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపులు లేదా సమావేశాల ద్వారా పంచవద్దన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా పాటించలన్నారు.అనుమానాస్పదంగా కనిపించే అక్రమ కార్యకలాపాలు, బెదిరింపులు, అక్రమ రవాణా, బహుమతుల పంపిణీ వంటివి గమనించిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. అలాగేశాంతియుత ఎన్నికలు జరిగేలా ప్రతి అభ్యర్థి బాధ్యతతో వ్యవహరించాలని కోరారు. ప్రచార కార్యక్రమాలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించే ముందు సంబంధిత శాఖల నుంచి అనుమతులు తీసుకోవడం తప్పనిసరి అని తెలిపారు. ఎన్నికల సమయంలో ఎలాంటి నియమావళి ఉల్లంఘనలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



**-అభ్యర్థులకు ఎస్ఐ వంశీకృష్ణ ముఖ్య సూచనలు:**అభ్యర్థులు ఎన్నికల ప్రచారం శాంతియుతంగా, చట్టబద్ధంగా నిర్వహించాలన్నారు.ప్రత్యర్థి అభ్యర్థులపై అసభ్యకర వ్యాఖ్యలు, ప్రేరేపించే ప్రసంగాలు,ద్వేషపూరితప్రచారం చేయ రాదన్నారు.ఓటర్లను డబ్బు, బహుమతులు, మద్యం ద్వారా ప్రభావితం చేయడం చట్ట విరుద్ధంబీ దోషులపై కేసులు నమోదు చేస్తాం అని హెచ్చరించారు.మోటార్ సైకిల్ ర్యాలీలు, పెద్ద సంఖ్యలో వాహనాల ఉపయోగం కేవలం అనుమతి ఉన్నప్పుడే చేయాలని సూచించారు.రాత్రి 10 గంటల తర్వాత ఎలాంటి ప్రచారం చేయరాదన్నారు.పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్ అధిక శబ్దంతో ఉపయోగిస్తే చర్యలు తీసుకుంటాం అన్నారు.

**ర్యాలీలు, బహిరంగ సభల కోసం అనుమతి తప్పనిసరి** :ఎన్నికల ప్రచార ర్యాలీలు, బహిరంగ సమావేశాలు, ప్రచారవాహనాల ప్రయాణానికి తహశీల్దార్ కార్యాలయం నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలని అధికారులు తెలిపారు. రూట్ మ్యాప్, సమయాలు, పాల్గొనబోయే వారిని స్పష్టంగా పేర్కొంటూ అభ్యర్థులు దరఖాస్తు చేయాలని సూచించారు.**మైక్‌సిస్టమ్ కోసం అనుమతులు తప్పనిసరి** :గ్రామ పంచాయతీ ఎన్నికల దృష్ట్యా అభ్యర్థులు మైక్ సిస్టమ్ వాడకం కోసం కరీంనగర్ ఏసిపి వద్ద పర్మిషన్ తప్పనిసరి అన్నారు.

## వేములవాడ బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి వికాస్ రావు పుట్టినరోజు వేడుకలు

**కోనరావుపేట: డిసెంబర్.02(ప్రజా జ్యోతి):** బిజెపి పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చెన్నమనేని వికాస్ రావు పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రామన్నపేట బూత్ అధ్యక్షులు సుధ గోని సాయి కృష్ణ గౌడ్ చెన్నమనేని వికాస్ రావు పుట్టినరోజు సందర్భంగా ఆయన చిత్రపటాన్ని అందజేశారు అనంతరం ఈ సందర్భంగా వికాస్ రావు



మాట్లాడుతూ,"ప్రజలు ఆశిస్తున్న అభివృద్ధి లక్ష్యాల సాధనలో ఎల్లప్పుడూ ప్రజలతో కలిసి పనిచేస్తానని వేములవాడ అభివృద్ధి నా ధ్యేయం" అని అన్నారు. పార్టీ నాయకులు వికాస్ రావు సేవా భావం, ప్రజలకు అందిస్తున్న సహాయాలు, పార్టీబలపరిచేకార్యక్రమాలను ప్రశంసించారు.

# ఇన్సూరెన్స్ డబ్బుల కోసం అన్ననే హతమార్చాడు

**- పక్కా ప్లాన్ తో అన్నకు ఇన్సూరెన్స్ - అన్నను హతమార్చి ప్రమాదకంగా చిత్రీకరణ**

**- రామడుగు మండలంలో దారుణ ఘటన**




**రామడుగు,నవంబర్02(ప్రజా జ్యోతి) :** ఇన్సూరెన్స్ డబ్బుల కోసం ఏకంగా అన్ననే హతమార్చిన దారుణ ఘటన రామడుగు మండలంలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రామడుగు మండల కేంద్రానికి చెందిన మామిడి నరేష్ వ్యాపారంలో, షేర్ మార్కెట్లో ఇన్వెస్ట్ చేసి నష్టపోయాడు.దాదాపు 1.5 కోట్లు అప్పులు కాగా ఎలాగైనా అప్పులు తీర్చాలని ఉద్దేశంతో తన అన్న అయినా మామిడి వెంకటేష్ కు ప్లానింగ్ ప్రకారం పలు ఇన్సూరెన్స్ కంపెనీలలో 4.14 కోట్ల వరకు బీమా చేయించాడు. తదుపరి తన మిత్రులైన నముండ్ల రాకేష్, మునిగాల ప్రదీప్ ల సహాయం తీసుకుని టిప్పర్ కు బ్రేక్ డౌన్ అయ్యిందని నటించి వెంకటేష్ కు ఫోన్ చేశాడు.వెంకటేష్ టిప్పర్ వద్దకు చేరుకున్నాక టిప్పర్ స్టార్ట్ చేసి వెంకటేష్ ను ను టిప్పర్ కింద జాకి తిప్పమని చెప్పి నరేష్ టిప్పర్ నడిపి జాకీ తిప్పుతున్న అన్న వెంకటేష్ పైకి ఎక్కించడంతో వెంకటేష్ అక్కడికక్కడే మృతి చెందాడు.ఇట్టి హత్యను ప్రమాదంగా చిత్రీకరించాడు.అనుమానం వచ్చిన పోలీసులు లోతుగా దర్యాప్తు చేసి నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు కరీంనగర్ సిపి గౌస్ అలాం తెలిపారు.

## అక్రమ మద్యం అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు

**జమ్మికుంట, డిసెంబర్02( ప్రజాజ్యోతి ):** ఎన్నికల కోడ్ నిబంధనలకు విరుద్ధంగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు.. ఆబాది జమ్మికుంట కి చెందిన బోళ్ల శంకర్ మద్యం అమ్ముతున్నాడని విశ్వసనీయమైన సమాచారం మేరకు మంగళవారం పోలీస్ సిబ్బందితో ఇంటివద్ద రైడింగ్ చేయగా 5790రూ. మద్యంతో పట్టుబడినట్లు తెలిపారు. చట్టవ్యతిరేకంగా ఎవరైనా అక్రమ మద్యం అమ్మిన,రవాణా చేసిన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని సిఐ తెలిపారు.




## ఎన్నికల నిర్వహణపై అధికారులతో సమీక్ష


**నేటి నుండి 3వ విడత నామినేషన్లు స్వీకరణ**



**జమ్మికుంట, డిసెంబర్ 2 (ప్రజాజ్యోతి):** ఇల్లందకుంట, వీణవంక మండల కేంద్రాలలో మూడో విడత సర్పంచ్ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్లు స్వీకరించేందుకు అధికారులు సర్వం సిద్ధం చేశారు.వీణవంక ఇల్లందకుంట మండలాలకు చెందిన వివిధ గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసేవారు ఈ నెల 3 నుండి 5వ తేదీ వరకు తమ నామినేషన్ పత్రాలను నామినేషన్ దాఖలు చేసే క్లస్టర్ పరిధిలో గల గ్రామపంచాయతీ లో అందజేయవలసి ఉంటుంది. ప్రతి క్లస్టర్లో రిటర్నింగ్ అధికారి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను నియమించినట్లు మండల ఎంపీడీవోలు రాజేశ్వరరావు తెలిపారు. దీనిలో భాగంగా ఇల్లందకుంట మండల కేంద్రంలో 18 గ్రామ పంచాయతీలు ఉండగా ఐదు క్లస్టర్లుగా విభజించి వివిధ గ్రామాల నుండి నామినేషన్లు వేసేందుకు సిద్ధం చేశారు. దీనిలో భాగంగా ఇల్లందకుంట క్లస్టర్ లో ఇల్లందకుంట శ్రీరాములపల్లి కనగర్తి, సిరిసేడు కాస్టర్ లో సిరిసేడు, పాతర్లపల్లి, బోగంపాడు ,మర్రివానిపల్లి, మల్యాల కస్టర్ లో మల్యాల, లక్ష్మాజిపల్లి ,వాగోడు రామన్నపల్లి, టేకుర్తి క్లస్టర్ పరిధిలో టేకుర్తి ,సీతంపేట, గడ్డివానిపల్లి ,చిన్న కొమిటిపల్లి, రాచపల్లి క్లస్టర్ లో రాచపల్లి ,మల్లన్న పల్లి, బూజునూరు, వంతడుపుల గ్రామాలకు నామినేషన్లు దాఖలు చేయవలసి ఉంటుందని తహశీల్దార్ రాజమల్లు, ఎంపీడీవో రాజేశ్వరరావు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హరితహారం చెట్ల నరికివేతపట్టించుకోని అధికారులు

**కోనరావుపేట: డిసెంబర్.02(ప్రజా జ్యోతి):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెట్లను పెంచి వాటిని సంరక్షించాలని కోట్లు ఖర్చు చేస్తుంటే కొందరు చెట్టును నరికి వేస్తూ పర్యావరణాన్ని పాడు చేస్తున్నారు. కోనరావుపేట మండలం నిమ్మ పెల్లి ప్రధాన రహదారి వెంబడి అవెన్యూ ప్లాంటేషన్ లో భాగంగా గతంలో రోడ్డుకి ఇరువైపులా చెట్లను నాటగా అవి ఏపుగా పెరిగి వృక్షాలయ్యాయి.ఏపుగా పెరిగిన చెట్లను గుర్తుతెలియని వ్యక్తులు నరికివేసి 10 రోజులు గడుస్తున్న పంచాయతీ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం..చిన్న కొమ్మును నరికితేనే జరిమానాలు విధించిన అధికారులు ఏకంగా పదుల సంఖ్యలో చెట్లను నరికిన పట్టించుకోక పోవడం పై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చెట్లను నరికిన వారిపై చర్యలు తీసుకొని పర్యావరణాన్ని కాపాడేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కువినియోగించుకోవాలి

**కోనరావుపేట ఎస్సై కె ప్రశాంత్ రెడ్డి**




**కోనరావుపేట: డిసెంబర్.02(ప్రజా జ్యోతి):** గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లు ఎవరి ప్రలోభాలకు, బెదిరింపులకు లొంగకుండా తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకోవాలని ఎస్సై కె ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం కొనరావుపేట మండలం మల్కాపేట గ్రామాన్ని పర్యటించారు.ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ ఎన్నికల నియమావళి అమలులో ఉందని ఈ సమయంలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకొని, కేసులు నమోదు చేయక తప్పదని హెచ్చరించారు.?ఓటర్లు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు వేయాలని, ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేందుకు గ్రామస్తులు పోలీసులకు సహకరించాలని సూచించారు.?ఈ పర్యటనలో ఆయనతో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

**మహాత్మా నగర్ సర్పంచ్ అభ్యర్థి పొన్నాల భూలక్ష్మి సంపత్**




**తిమ్మాపూర్ డిసెంబర్ 2( ప్రజాజ్యోతి ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి గా పొన్నాల భూలక్ష్మి సంపత్ మంగళవారం ఎన్నికల కార్యాలయం లొ నామినేషన్ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఊరి బిడ్డగా మహాత్మానగర్ గ్రామ సమస్యలు పరిష్కరించి అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. గ్రామ ప్రజలు ఒకసారి అవకాశాన్ని ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు.

## ఎస్సీ సర్టిఫికెట్‌తోనే సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్

**కోనరావుపేట: డిసెంబర్.02(ప్రజా జ్యోతి):** ఎస్సీ సర్టిఫికెట్ తోనే సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేయగా, తనపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని నిమ్మపల్లి సర్పంచ్ అభ్యర్థి కమ్మరి స్వప్న అన్నారు. ఈ మేరకు నిమ్మపల్లి బస్టాండ్ ఆవరణలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా గ్రామానికి ఎస్సీ మహిళ రిజర్వేషన్ కేటాయించడంతో ఎస్సీ కుల ధృవీకరణ పత్రంతోనే నామినేషన్ వేసినట్లు పేర్కొన్నారు. కానీ కొందరు కావాలనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వాపోయారు. తరాలుగా వస్తున్న మా కుటుంబ సభ్యులందరికీ ఎస్సీ కుల సర్టిఫేకెట్ ఉన్నదని, తప్పుడు సర్టిఫికెట్లతో నామినేషన్ దాఖలు చేయాలేదని పేర్కొన్నారు. ఇక్కడ యువకులు తదితరులు ఉన్నారు.



## నిరుద్యోగ యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**డిసెంబర్ 5న సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మెగా జాబ్ మేళా నిర్వహణ**

**జాబ్ మేళాలో పాల్గొననున్న 15 కంపెనీలు**

**మెగా జాబ్ మేళా నిర్వహణ పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), డిసెంబర్-02:** నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో డిసెంబర్ 5న ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా టాస్క్ రీజనల్ ఆధ్వర్యంలో డిసెంబర్ 5న సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని అన్నారు.జాబ్ మేళా కార్యక్రమానికి ఐటి ,ఐటియేతర 15 కంపెనీలు హాజరవుతాయని, డిగ్రీ, బీటెక్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఐటిఐ డిప్లమా కోర్సులు చేసిన నిరుద్యోగ యువత జాబ్ మేళా కు హాజరు కావాలని అన్నారు. కంపెనీ ప్రతినిధులు విద్యార్థులను ఇంటర్వ్యూ నిర్వహించి వివిధ ఉద్యోగాలకు ఎంపిక చేయడం జరుగుతుందని, అభ్యర్థులకు వయోపరిమితి 18 నుంచి 35 సంవత్సరాల లోపు ఉండాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ఆసక్తిగల నిరుద్యోగ యువత డిసెంబర్ 5న నిర్వహించే జాబ్ మేళా కార్యక్రమానికి 3 నుంచి 4 సెట్ల తమ రెస్యూమ్ కాపీలతో హాజరు కావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నెల రోజులలో బోధన పద్ధతుల్లో మార్పు కనిపించాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-అకాడమిక్ ప్యానెల్ బృందాల పాఠశాలల పరిశీలన పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), డిసెంబర్-02:** ప్రభుత్వ పాఠశాలలో నెల రోజులలో బోధన పద్ధతులలో మార్పు కనిపించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అకాడమిక్ ప్యానెల్ బృందాల పాఠశాలల పరిశీలన పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ అభ్యాసన పద్ధతులను మెరుగు పరిచేందుకు పెద్దపల్లి జిల్లా లోని ఉన్నత పాఠశాలల్లో నవంబర్ 12 నుంచి డిసెంబర్ 12 వరకు మొదటి విడుత లో 30 పాఠశాలల తనిఖీ చేయాలని నిర్ణయించామని అన్నారు.మనం ఇప్పటి వరకు 16 ఉన్నత పాఠశాలలో అకాడమిక్ ప్యానల్ బృందాలు తనిఖీ చేసి తాము పరిశీలించిన పాఠశాల లో ఉపాధ్యాయ బోధనా తీరు, విద్య అభివృద్ధి కార్యక్రమాలు, విద్యార్థుల కనీస అభ్యాసన సామర్థ్యం, విద్యార్థుల హాజరు సంఖ్య వంటి వివరాలను అందించారని కలెక్టర్ తెలిపారు. అకాడమిక్ ప్యానెల్ అందించిన సమాచారం మేరకు పాఠశాలల్లో బోధన పద్ధతుల్లో చేస్తున్న మార్పుల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల టి.ఎల్.ఎం పై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. పిల్లలకు పాఠాలు అర్థం అవుతున్నాయో లేదో పరిశీలించాలని, రాబోయే నెల రోజుల వ్యవధిలో ఉపాధ్యాయుల పనితీరుమార్చుకోవాలనిలేని పక్షంలో కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుందని కలెక్టర్ అన్నారు. ప్రతి సబ్జెక్టు బోధనలో అకాడమిక్ ప్యానెల్ అందించిన సూచనలను అమలు చేసేలా చూడాలని అన్నారు. తరగతి గదులలో పాటల బోధన సమయంలో పిల్లలను ఎక్కువగా ఇంటరాక్ట్ చేయాలని, విద్యార్థులకు అన్ని సబ్జెక్టులు చదవడం,రాయడం పట్ల అవగాహన కలిగి ఉండేలా విద్యా బోధనలు అందించాలని తెలిపారు. పాఠశాలలకు పిల్లలు రెగ్యులర్ గా హాజరు అయ్యే విధంగా పర్యవేక్షించాలని అన్నారు. సిలబస్ సకాలంలో పూర్తి చేస్తూనే పిల్లలకు పాఠాలు అర్థమయ్యేలా బోధన ఉండాలని,పిల్లల విద్యా ప్రమాణాలు పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల శ్రద్ధ కనబరిచి బోధన చేయాలని, తరగతి గదిలో కనీసం 80% విద్యార్థులకు పాఠ్యాంశాల పట్ల అవగాహన ఉండాలని, అవసరమైతే పాఠశాల స్థాయిలో అదనపు తరగతుల నిర్వహణకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి పిఎం. షేక్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆశ కాదు ఆశయం..మాటలు కాదు మార్పు

**సర్పంచ్ అభ్యర్థి గడ్డం జీవన్ రెడ్డి నామినేషన్‌కు భారీగా తరలివచ్చిన జనం**




**కొడిమ్యాల,డిసెంబర్ 02,(ప్రజాజ్యోతి):** కొడిమ్యాల మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా గడ్డం జీవన్ రెడ్డి మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు.నామినేషన్ కు ఉదయం నుంచే వివిధ కార్యకర్తలు,అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. డప్పుల వాయిద్యాలు,రంగురంగుల బ్యానర్లు,పార్టీ జెండాలతో భారీ జనసంద్రం మధ్య ఊరేగింపు సాగింది.నామినేషన్ అనంతరం సర్పంచ్ అభ్యర్థి జీవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదమే తన బలం అని,ఆశతో కాకుండా ఆశయంతో ముందుకు వచ్చానని,మాటలు కాదు మార్పు చేసి చూపెడతన్నారు.ప్రజలు ఇచ్చిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తానని భరోసా ఇచ్చారు.

# పంచాయతీ ఎన్నికలకు పగడ్బందీ ఏర్పాట్లు

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), డిసెంబర్-02:** పంచాయతీ ఎన్నికలకు పగడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీ తో కలిసి పంచాయతీ ఎన్నికల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలకు మరో 9 రోజుల సమయం ఉందని, రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ అధికారులు, ఇతర సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ కల్పించాలని, రెండవ దశ సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తయిన తర్వాత పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత నిబంధనల ప్రకారం పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన, గుర్తుల కేటాయింపు, బ్యాలెట్ పేపర్ ముద్రణ ప్రణాళిక చేసుకోవాలని అన్నారు. బ్యాలెట్ బాక్సుల తరలింపు కోసం రవాణా సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ప్రచార ఖర్చుల వివరాలు నమోదు చేసేందుకు రిజిస్టర్ లు అందించాలని అన్నారు. పంచాయతీ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల ప్రచార వ్యయ వివరాలను రిటర్నింగ్ అధికారులు చెక్ చేసే విధంగా చూడాలని అన్నారు. ప్రతి అభ్యర్థికి వ్యయ వివరాలు అందించాలని నోటీసులు జారీ చేయాలని అన్నారు. ప్రతి మండలానికి బ్యాలెట్ బాక్సులు చేరుకోవాలని అన్నారు. మొదటి విడత పోలింగ్ జరిగే గ్రామాలకు బ్యాలెట్ బాక్సుల తరలింపు ప్రారంభించాలని అన్నారు. 21 కంటే ఎక్కువ అభ్యర్థులు గ్రామానికి లేదా వార్డుకు దరఖాస్తు చేసుకున్న సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు. డిసెంబర్ 6న మండల స్థాయిలో పి.ఓ, ఏ.పి.ఓ లకు శిక్షణ నిర్వహించి, అక్కడే పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఓ.పి.ఓ లు డిసెంబర్ 6న మండల స్థాయిలో శిక్షణ వేదిక వద్దకు వచ్చి పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాల వద్ద మంచి లైటింగ్ ఉండాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి. వీర బుచ్చయ్య, జిల్లా పరిషత్ సీఈవో నరేందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, జిల్లా సహకార అధికారి శ్రీమాల, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దొంగలమర్రి చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ




**కొడిమ్యాల,డిసెంబర్ 02,(ప్రజాజ్యోతి):** పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా చెక్ పోస్టుల్లో సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. ఈ మేరకు మంగళవారం కొడిమ్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని దొంగలమర్రి వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌ను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహన తనిఖీలు చేసి, నమోదు చేసిన రిజిస్టర్‌ను పరిశీలించడంతో పాటు ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడంతో పాటు వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమ నగదు,మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున పోలీసులు అన్ని శాఖల సమన్వయంతో ఎన్ఫోర్స్మెంట్ డ్రైవ్ ను కఠినంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం.. చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎస్పీ వెంట మల్యాల సిఐ నీలం రవి,ఎస్సై సందీప్,ఆర్ఐ కరుణాకర్,చెక్ పోస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఎన్నికలకు పకడ్బందీ చర్యలు

**- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన- పెద్దపల్లి డీసీపీ భూక్యా రాంరెడ్డి**




**రామగిరి, డిసెంబర్ 02 (ప్రజాజ్యోతి) :** మొదటి విడతలో రామగిరి మండలంలో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు ప్రశాంతంగా జరిగేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని పెద్దపల్లి డీసీపీ భూక్యా రాంరెడ్డి ఎందుకు పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంగళవారం రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని కల్వచర్ల, పన్నూరు, రత్నాపూర్, బేగంపేట్ గ్రామాల్లో ఉన్న సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ తో కలిసి సందర్శించారు. ఎన్నికల రోజు ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు నెలకొనకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు డీసీపీ ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు భయభ్రాంతులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రతి పోలింగ్ కేంద్రంలో అదనపు బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రవర్తనా నియమావళిని అన్ని పార్టీల కార్యకర్తలు, స్థానిక ప్రజలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంథని సీఐ బి.రాజు, రామగిరి ఎస్సైలు తాడవేని శ్రీనివాస్, పి.దివ్య ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఇంకా ఏదైనా వివరాలు జోడించాలా? లేక థంబ్‌నెయిల్/హెడింగ్ వేరియంట్లు కావాలా? నేను వెంటనే అందిస్తాను.

# చిన్న నీటి వనరుల గణనకు శిక్షణ



**బుగ్గారం, డిసెంబరు 2 (ప్రజాజ్యోతి):** ఏడవ చిన్న నీటి వనరుల గణన, రెండవ వ జలాశయాల గణన కార్యక్రమం భాగంగా బుగ్గారం మండలంలో ఎన్యూమరేటర్లకు క్షేత్ర స్థాయి శిక్షణను అధికారులు అందించారు. మైనర్ ఇరిగేషన్ సెన్సస్ ఛార్జ్ ఆఫీసర్ మరియు తహసీల్దార్ భూమేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామాల్లో ఉన్న చెరువులు, బావులు తదితర నీటి వనరులను ప్రత్యక్షంగా పరిశీలించి మొబైల్ యాప్ ద్వారా డిజిటల్ పద్ధతిలో నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఖచ్చితమైన గణాంకాలతో నీటి వనరుల అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం అవుతాయని అధికారులు పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ అచ్చుతారెడ్డి, ఎంపీఎస్ఓ శిరీష, మండల రెవెన్యూ అధికారి బాపురెడ్డి, గ్రామ పాలనా అధికారులు,గ్రామ రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో ప్రమాద నివారణ చర్యలు

**- స్పీడ్ బ్రేకర్లకు రంగులు వేసిన బిజెపి రాష్ట్ర నాయకుడు ఆకుల రంజిత్**



**కోరుట్ల, డిసెంబర్ 2 ప్రజాజ్యోతి:** కోరుట్ల పట్టణంలో తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు బిజెపి రాష్ట్ర నాయకుడు ఆకుల రంజిత్ స్వయంగా ముందుకు వచ్చి ప్రజా భద్రతపై అప్రమత్తతను చాటుకున్నారు. కోరుట్ల పోలీస్ స్టేషన్ సమీపంలోని రెండు కీలకమైన స్పీడ్ బ్రేకర్లు రాత్రి వేళ స్పష్టంగా కనిపించక, పలువురు వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్న పరిస్థితిని గమనించిన ఆయన వెంటనే అవసరమైన చర్యలు చేపట్టారు. రంజిత్ స్థానిక కార్యకర్తలతో కలిసి ఆ స్పీడ్ బ్రేకర్లపై వార్నింగ్ కలర్, పేయింట్ వేయించడం ద్వారా వాహనదారులకు స్పష్టమైన దృశ్య హెచ్చరిక కనిపించేలా చేశారు. దీంతో ఆ మార్గంలో నడిచే ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లకు ముందస్తు సూచన లభించే అవకాశం పెరిగింది. ఈ సందర్భంగా ఆకుల రంజిత్ మాట్లాడుతూ,ప్రజల భద్రత కోసం ప్రభుత్వం చేయాల్సిన పనులు కూడా చాలాసార్లు వాయిదా పడుతుంటాయి. చిన్న చర్య అయినా, ఒక ప్రాణాన్ని రక్షించగలిగితే అదే నిజమైన సేవ అని అన్నారు. ప్రజలు సూచించిన సమస్యలకు తక్షణమే స్పందిస్తూ పరిష్కారాలు కనుగొనడం తన సామాజిక బాధ్యత అని రంజిత్ తెలిపారు. స్థానికులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ,ఇంతకాలంగా ఈ స్పీడ్ బ్రేకర్లు గుర్తు లేక ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. నాయకుడు స్వయంగా వచ్చి రంగులు వేసి ప్రజలకు భద్రత కల్పించడం ప్రశంసనీయమైన విషయం అని పేర్కొన్నారు. పట్టణంలో ఇలాంటి మరిన్ని సమస్యలను గుర్తించి పరిష్కరించాలనే సంకల్పాన్ని బిజెపి నాయకుడు వ్యక్తం చేశారు. మరోవైపు, ఈ చర్యతో రాత్రి సమయంలో ఆ రోడ్డుపై వాహనదారుల కదలిక మరింత సురక్షితంగా మారిందని స్థానిక ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# బిఆర్ఎస్ నేతలకు సవాల్ విసిరిన కాంగ్రెస్ మహిళ నేత

**కాంగ్రెస్ నేతల జోలికి వస్తే సహించేది లేదు -పదేళ్లుగా పార్టీ జెండా గుండెల మీద పెట్టుకొని మోస్తున్నా..**
**అవినీతి అక్రమ సంపాదన పై చర్చకు సిద్ధమా.-కాంగ్రెస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక**

**జమ్మికుంట, డిసెంబర్ 2 (ప్రజాజ్యోతి ) :**
పార్టీ అధికారంలో లేకున్నా పది సంవత్సరాలు గా కాంగ్రెస్ జెండాను గుండెల పై పెట్టుకొని మోస్తున్నామని అక్రమ సంపాదనతో కోట్లు కూడా పెట్టుకున్న టిఆర్ఎస్ నేతల బెదిరింపులకు భయపడే ప్రసక్తి లేదని అవినీతిపై చర్చకు రావాలని బిఆర్ఎస్ నేతలకు సవాలు విసిరిన కాంగ్రెస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక అన్నారు. మంగళవారం జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రేణుక మాట్లాడుతూ, గత పది ఏళ్లుగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇసుక మాఫియాను పెంచి పోషించాడని ఎమ్మెల్యేను అడ్డం పెట్టుకొని నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నేతలు అక్రమంగా వెంచర్లు వేసి కోట్ల రూపాయలు సంపాదించారని ఆమె మండిపడ్డారు. మండలంలోని మానేరు పరివాహక ప్రాంతాన్ని జెసిబి ల సహాయంతో లక్షలాది లారీలల ఇసుకను తరలించి మానేరు లో జల్లెడ పట్టారని ఇదంతా చేసింది టిఆర్ఎస్ నాయకులని ఆమె మండిపడ్డారు. దొంగే దొంగ అన్న చందంగా అవినీతి చేసిన టిఆర్ఎస్ నేతలు తనపై తప్పుడు వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అని అన్నారు. టిఆర్ఎస్ పార్టీలో ఉన్న మహిళ నేతలు మొదటిసారి తనపై అనుచిత వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదంగా ఉందని ఎవరు చెబితే చేశారో పట్టణ ప్రజలు గ్రహిస్తున్నారని ఆమె అన్నారు. నాయిని చెరువు స్థలాన్ని కబ్జా చేసింది రియల్ ఎస్టేట్ పేరుతో ప్రభుత్వ భూములు కబ్జా చేసింది ఎవరో అందరికీ తెలుసునని మేము కష్టపడి పార్టీని నమ్ముకొని జీవిస్తున్నామని ఇప్పటికీ అద్దె ఇంట్లో ఉంటున్నామని ఆమె తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో మాకు సముచిత స్థానం ఉందని మా గురించి మీరు బాధపడాల్సిన అవసరం లేదని ఆమె తెలిపారు. నిజాలు మాట్లాడితే ఒక్కొక్కరి చరిత్ర మొత్తం బయట పెడతానని ఆధారాలు లేకుండా తనపై నిందలు వేస్తే ప్రజాక్షేత్రంలో పరువు తీస్తానని ఆమె



హెచ్చరించారు. కడుపులో బిడ్డను పెట్టుకొని ప్రజా సమస్యలపై పోరాటం చేసిన చరిత్ర మాది అని ప్రజల సొమ్మును పకడ్బందీగా కబ్జాలు చేసి కోట్లకు పరిగెత్తిన చరిత్ర మీద అని ఆమె తెలిపారు. హుజరాబాద్ నియోజకవర్గం లో అభివృద్ధి చేసింది ఈటల రాజేందర్ అని ఆయన మా పార్టీ కాకున్నప్పటికీ చేసిన అభివృద్ధిని మర్చిపోలేని రేణుక తెలిపారు. ఆ తర్వాత ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని అభివృద్ధి సంక్షేమం అంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అలాంటి అభివృద్ధిని చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పట్టుకొని ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే తాట తీస్తామని ఆమె హెచ్చరించారు. ఈటెల రాజేందర్ లేకపోతే ఇప్పుడున్న నాయకులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకునే వారని ఆమె అన్నారు. ఇంకొకసారి తనపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలపై కూడా తాము పోరాటం చేశామని పట్టణ అభివృద్ధి కొరకు సమస్య ఎక్కడ ఉంటే అక్కడ పరిష్కారం కోసం పనిచేసిన చరిత్ర మాకే దక్కుతుందని ఆమె అన్నారు..

# పార్లమెంట్ సమావేశాల్లో ప్రజా సమస్యలపై ఆందోళనలు

**- పెద్దపల్లి ఎయిర్‌పోర్ట్‌పై కేంద్రంపై ఒత్తిడి పెంచుతున్న ఎంపీ గడ్డం వంశీకృష్ణ**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), నవంబర్ 2:**
న్యూ ఢిల్లీలో జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల సందర్భంగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రజా సమస్యలను బలంగా లేవనెత్తుతూ వరుసగా ధర్నాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్.ఐ.ఆర్ వంటి ప్రజలకు సంబంధించిన కీలక అంశంపై నిరంతరం ఆందోళనలు చేపడుతున్నామని ఎంపీ చెప్పారు. అపోజిషన్ పార్టీలకు మాట్లాడే అవకాశాన్ని నిరోధించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఎంపీ వంశీకృష్ణ విమర్శించారు. "పార్లమెంట్‌లో మా సమస్యలు, ప్రజల సమస్యలుముఖ్యంగా కామన్ మ్యాన్ సమస్యలను ప్రస్తావించడానికి కూడా మాకు పూర్తి అవకాశం ఇవ్వడం లేదు. మా లీడర్ ఆఫ్ అపోజిషన్ రాహుల్ గాంధీ , దాదాపు 60 కోట్ల ప్రజలను ప్రతినిధ్యం వహిస్తున్నారు. అయినప్పటికీ అపోజిషన్ వాయిస్‌ను అణచివేయడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయి" అని పేర్కొన్నారు. పెద్దపల్లి



ప్రజల ప్రధాన డిమాండ్ అయిన కొత్త ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుపై కేంద్రంపై ఒత్తిడి కొనసాగిస్తున్నామని ఎంపీ తెలిపారు. సివిల్ ఏవియేషన్ మంత్రి రామ్మోహన్ నాయుడు ని పలుమార్లు కలిసి, పెద్దపల్లి ఎయిర్‌పోర్ట్‌కు ఆమోదం ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు వెల్లడించారు. ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్టుకు అవసరమైన ప్రీ-ఫీజిబిలిటీ స్టడీ కోసం తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే రూ. 50 లక్షలు కేంద్రానికి పంపిందని ఎంపీ గుర్తుచేశారు. "రేపో, ఎల్లుండో ఫీజిబిలిటీ స్టడీ పూర్తవటం ద్వారా పెద్దపల్లి ఎయిర్‌పోర్ట్‌కు ముందడుగు పడే అవకాశం ఉంది. ఇది జిల్లాకు పెద్దగా అభివృద్ధిని తీసుకువస్తుంది" అని ఎంపీ వంశీకృష్ణ అన్నారు. ఎంపీ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ, "మీ నమ్మకానికి ఎల్లప్పుడూ నిలబడతాను. ప్రజల కోసం మా పోరాటం మరింత బలంగా కొనసాగుతుంది" అని చెప్పారు.

# కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులు ఏకగ్రీవానికి కృషి చేయండి

**-పదవుల కంటే నాయకులే ముఖ్యం-గ్రామాల్లో సర్పంచుల గెలుపే నా ధ్యేయం**

**-గ్రామ సమస్యలను నా దృష్టికి తీసుకురండి-నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్**

**జమ్మికుంట,డిసెంబర్02 ( ప్రజాజ్యోతి ):**
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బడుగు బలహీనవర్గాల సంక్షేమానికి పేద ప్రజల అభ్యున్నతికి చేస్తున్న సంక్షేమ పథకాలను గురించి గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు అవగాహన కల్పించాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు అందరూ ఐక్యతగా ఉండి కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న అభ్యర్థిని భారీ మెజార్టీ తో గెలిపించాలని



కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని, కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు ప్రతి ఇంటికి గడప గడపకు వెళ్లి ఓటర్ ను కలుసుకొని ఓటు వేయమని కోరాలని, గ్రామాల అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని వివరించాలని తెలిపారు. పోటీ చేసిన అభ్యర్థులు గెలవడానికి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు.

## ఇల్లందకుంట మండలంలో బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

**బుజునూర్ బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీలో చేరిక**

**పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రణవ్**



**జమ్మికుంట, డిసెంబర్02 ( ప్రజాజ్యోతి ):**
సర్పంచ్ పోరులో కాంగ్రెస్ పార్టీ విజయడంఖా మోగించడమే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు. తాజాగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండలం బుజునూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పొన్నం తిరుపతి గౌడ్, యాదవ సంఘం అధ్యక్షుడు ఆరె తిరుపతి,హమాలీ సంఘం అధ్యక్షుడు తెడ్ల కుమార్,జిలుక సరోజన, అనిల్, కాంతయ్య, కుమారస్వామి, రజిని కుమార్, సమ్మయ్య,కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ ఇల్లందుకుంట మండలంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని,ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తున్నామని అన్నారు. గ్రామాల అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని అన్నారు. ఈ కార్యాలయంలో బుజునూర్ గ్రామ సీనియర్ నాయకులు సరిగొమ్ముల సదానందం, పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

**- ఆర్థిక సహాయం అందజేత**

**ఎన్టిపిసి, ,(ప్రజాజ్యోతి), డిసెంబర్ 2:**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి బూడిదిగడ్డకు చెందిన జాడి శంకరమ్మ (60) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, మంగళవారం ఆమె కుటుంబాన్ని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల%–%నగేష్ దంపతులు పరామర్శించారు. మృతురాలి కుటుంబ సభ్యులతో మాట్లాడి, మృతికి దారితీసిన పరిస్థితులను తెలుసుకున్నారు. అనంతరం శంకరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తమ వంతు సహాయంగా 25 కిలోల బియ్యం బస్తా, రూ. 2,000 ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సేవా కార్యక్రమంలో భాగస్వామ్యమైన జాడి సతీష్ కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దుర్గం ప్రమీల%–%నగేష్ దంపతులు మాట్లాడుతూ జాడి శంకరమ్మ కుటుంబ కష్టాలను పిల్లలకు తెలియనీయకుండా, వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు జీవితాంతం చేసిన పోరాటం ప్రశంసనీయం అన్నారు. వారి పిల్లలు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే దిశగా కృషి చేయాలని సూచించారు. "డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన 'పే బ్యాక్ టు ది సొసైటీ' మార్గంలోనే మేము నడుస్తున్నాం. మా సమయం, ధనం, జ్ఞానాన్ని సమాజ సేవకు అంకితం చేస్తున్నాం. ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమతా ఫౌండేషన్ సభ్యులు ముడి మడుగుల సురేష్, గన్న మహేష్, మృతురాలి కుమారుడు జాడి రాజేష్, కూతుళ్లు చంద్రకళ, లావణ్య, అల్లుళ్లు అభిలాష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రవ్యాప్తంగా ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ సైబర్ అవగాహన

## డిజిపి శివధర్ రెడ్డి



**జగిత్యాల క్రైమ్, డిసెంబర్ 02,ప్రజాజ్యోతి**
సైబర్ భద్రత ప్రతి పౌరుడి బాధ్యత- వ్యక్తిగత సమాచారం సామాజిక మాధ్యమాల ద్వారా ఇతరులతో పంచుకోవద్దు జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్బి) ఆధ్వర్యంలో, ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ పేరుతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధుల్లో సైబర్ నేరాల నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర డి.జి.పి శ్రీ శివధర్ రెడ్డి, ఐపీఎస్ హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని టీజీ ఐసీసీ ఆడిటోరియమ్ నుండి వర్చువల్‌గా ప్రారంభించారు.ఈ సందర్భంగా డి.జి.పి శివధర్ రెడ్డి ఐపీఎస్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ప్రధానంగా సైబర్ నేరాల పెరుగుతున్న పరిస్థితులు, కొత్త మోస విధానాలు, ముఖ్యంగా యువత, విద్యార్థులు జాగ్రత్తగా ఉండాల్సిన డిజిటల్ భద్రతా ప్రమాణాలపై విస్తృత అవగాహన కల్పించడాన్ని లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు.డిజిటల్ ప్రపంచం వేగంగా అభివృద్ధి చెందుతున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా అధునాతన పద్ధతుల్లో పెరుగుతున్నాయి. అందుకే ప్రతి పౌరుడు సైబర్ భద్రతను వ్యక్తిగత బాధ్యతగా భావించాలి అని అన్నారు .ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని ప్రతి ఇంటికి, ప్రతి విద్యార్థికి సైబర్ భద్రతపై అవగాహన చేరాలి అన్నారు. ప్రతి జిల్లా పోలీసులు,అధికారులు ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా విజయవంతం చేయాలి అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ సైబర్ నేరాల నుంచి రక్షించుకోవాలంటే అవగాహన తప్పని సరి అని డిజిటల్ జాగ్రత్తలు పెరగాలని సూచించారు.ప్రతి ఒక్కరూ సైబర్ భద్రతను వ్యక్తిగత బాధ్యతగా తీసుకోవాలి అని అనుమానాస్పద లింకులు, ఓటీపీ లు, బ్యాంక్ వివరాలు పంచుకోవద్దు అని సూచించారు.ముఖ్యంగా సామాజిక మాధ్యమాల ద్వారా వ్యక్తిగత సమాచార, ఫోటోలను ఇతరులతో పంచుకోకూడదు అని సూచించారు. ప్రస్తుత కాలంలో వాట్స్అప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ను వాడేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సైబర్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు ఎక్కువ జాగ్రత్తగా ఉండాలి అని ఏదైనా మోసం జరిగిన వెంటనే 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలి అని సూచించారు.ఈ యొక్క కార్యక్రమలో నేర్చుకున్న విషయాల్ని ప్రతి ఒక్కరు తమ ఇంట్లో వాళ్ళకు అవగాహన కల్పించాల్సి ఉంటుందని అన్నారు . ఉపాధ్యాయులు కూడా సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాలని అన్నారు.సైబర్ మోసల నివారణ గురించి టీజీసీఎస్బి తయారు చేసిన పోస్టర్లు, అవగాహన వీడియోలు ఆడియో క్లిప్‌లు,ఇతర విజువల్ ఇన్ఫర్మేషన్ మెటీరియల్ ను డిజిపి అధికారికంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ ప్రతిజ్ఞ చేసి ప్రచార పోస్టర్‌ను జిల్లా ఎస్పి ఆవిష్కరించారు.

# అత్యవసర వేళలో యువకుడి సేవా మనసు

## ప్రాణాలకు అండగా నిలిచిన వంశీకృష్ణ



**కోరుట్ల, డిసెంబర్ 2 ప్రజాజ్యోతి**
కోరుట్ల పట్టణంలోని లలిత హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న నవ్య అనే మహిళకు అకస్మాత్తుగా ఓ పాజిటివ్ రక్తం అత్యవసరంగా అవసరమైన పరిస్థితి ఏర్పడింది. కుటుంబ సభ్యులు రక్తదాత కోసం ప్రతిచోట విచారణ జరిపినా దొరక్కపోవడంతో, రక్తదాతల అనుసంధాన కర్త ఎనుగందుల ఉదయ్ కుమార్ ని సంప్రదించారు. విషయాన్ని తెలుసుకున్న ఉదయ్ కుమార్ వెంటనే శాశ్వత రక్తదాత, సామాజిక సేవకుడు, కోరుట్లలోని ఎస్పి కోకో మిలన్ కిడ్స్ స్టూడియో నిర్వాహకుడు, జగిత్యాల జిల్లా కెమెరా క్లబ్ ప్రధాన కార్యదర్శి అంగరి వంశీకృష్ణ కి సమాచారం అందజేశారు. సమాచారం అందుకున్న వెంటనే వంశీకృష్ణ ఎటువంటి ఆలస్యం లేకుండా నేరుగా బ్లడ్ బ్యాంక్‌కు చేరుకుని రక్తదానం చేశారు. అత్యవసర సమయంలో ప్రాణాలకు అండగా నిలిచిన వంశీకృష్ణ సేవా భావం అందరినీ ఆకట్టుకుంది. రక్తదానం సేవలో ఎల్లప్పుడూ ముందుండే వంశీకృష్ణ ఇప్పటివరకు 40 సార్లు రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. సమాజానికి అవసరమైన ప్రతి సందర్భంలో ముందుండే ఆయన సేవా కోరుట్ల పట్టణానికి గర్వకారణంగా నిలిచింది.ఈ సందర్భంగా అత్యవసర సందర్భంలో వెంటనే స్పందించిన వంశీకృష్ణ ని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, రక్తదాతల అనుసంధానకర్తలు ఉదయ్ కుమార్, శ్రీహరి, యువజన సంఘాల సభ్యులు, పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు. రక్తదాన కార్యక్రమాల్లో మరింత మంది యువత పాల్గొనాలని, రక్తదానం మహోన్నత సేవ అని వారు పేర్కొన్నారు.

## మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



**జగిత్యాల అర్బన్, డిసెంబర్02, ప్రజా జ్యోతి**
జగిత్యాల పట్టణం అర్బన్ హౌసింగ్ కాలనిలో 37 మంది వాటర్ మెన్ లు ఉన్నా నీటి సమస్య వస్తుందని ప్రజలకు నీటి సరఫరా లో సమస్య లేకుండా వాటర్ మెన్ లను అధికారులు పర్యవేక్షించాలి అని అన్నారు అమృత్ 2.0 కార్యక్రమంలో నిధులు ఉన్నాయని నిధులు వెచ్చించి తాగునీటి సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం చూపాలి., వేసవి కాలంలో తాగు నీటి సమస్య తలెత్తకుండా మిషన్ భగీరథ పై ఆధారపడకుండా,తాగు నీటికి శాశ్వత ప్రాతిపదికన ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని,నీటి సరఫరా కు మోటార్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. ధర్మసముద్రం , ఎస్ కె ఎన్ ఆర్ వద్ద నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ ల పనులు శరవేగంగా పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు., అర్బన్ హౌసింగ్ కాలని లో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా వాణిజ్య సముదాయాలు (వెండింగ్ జోన్) ఏర్పాటుకు స్థల పరిశీలన చేపట్టాలని అధికారులకు సూచించారు., పట్టణం హరిత హారం లో భాగంగా నాటిన మొక్కల సంరక్షణ కు చర్యలు తీసుకోవాలని మొక్కలు లేని దగ్గర మొక్కలను నాటాలని అన్నారు., జగిత్యాల పట్టణంలో భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని లేఔట్ ప్రకారం సెట్ బాక్ తీసుకొని ఇంటి,వాణిజ్య సముదాయాలు నిర్మించే విధంగా కట్టుదిట్ట చర్యలు తీసుకోవాలని అధికారులకి సూచించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన డీఈఆనంద్ టిపిఓ శ్రీనివాస్ మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం అడువల జ్యోతి లక్ష్మణ్ మాజీ కౌన్సిలర్ లు చాంద్ పాషా,కొలగాని సత్యం,దుమాల రాజ్ కుమార్,టిపిబిఓ శ్రీకర్ ఏఈ లు అనిల్,లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల పట్టణ బీసీ, ఎస్సి, ఎస్టీ (జాక్) ఉపాధ్యక్షునిగా చెని అనిల్ నియామకం

**జగిత్యాల టౌన్, డిసెంబర్02, ప్రజాజ్యోతి**



జగిత్యాల పట్టణ బీసీ ఎస్సి ఎస్టీ జాయింట్ యాక్షన్ కమిటీ (జాక్) ఉపాధ్యక్షునిగా చేని అనిల్ పూసల ను జిల్లా అధ్యక్షుడు మానాల కిషన్ నియమించారు.అనంతరం మానాల కిషన్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యే విధంగా బీసీ ఎస్సి ఎస్టీ వర్గాలు అందరు కలిసినప్పుడే రాజ్యాధికారం సాధ్యం అవుతుందని తెలియజేశారు. అనిల్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవుని ఇచ్చినందుకు అందరిని కలుపుకోనిపోతు బీసీ ఎస్సి ఎస్టీ జాక్ ను ఉద్యతం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా పడాల శ్రీనివాస్, కార్యదర్శి నల్లూరి రాజు గౌడ్, జగిత్యాల పట్టణ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీకాంత్ గౌడ్, సాగర్ గౌడ్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల టౌన్, డిసెంబర్ 02,ప్రజాజ్యోతి**



జగిత్యాల పట్టణం 14వ వార్డులో 15 లక్షలతో సీసీ రోడ్డు డ్రైనేజీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం అడువల జ్యోతి లక్ష్మణ్ తాజా మాజీ కౌన్సిలర్ లు కూతురు పద్మ బద్దం జగన్ మోహన్ రెడ్డి కూతురు రాజేష్ కోరే గంగమల్లు పిట్ట ధర్మరాజు పంబాల రాము తిరుమలయ్య గంగన్న లింగారెడ్డి చెట్పల్లి సుధాకర్ కూతురు శేఖర్ దుమాల రాజ్ కుమార్ డిఈ ఆనంద్ ఏఈ అనిల్ పట్టణ వార్డు ముఖ్య నాయకులు మున్సిపల్ సిబ్బంది మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పథకాలు సాధించిన జగిత్యాల విద్యార్థులు

**జగిత్యాల టౌన్,డిసెంబర్ 02,ప్రజాజ్యోతి**
**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నం లోని రాజీవ్ ఇండోర్ స్టేడియంలో** నవంబర్ 27,28,29,30 తేదీలలో ఒకినావా మార్షల్ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో 28 వ జాతీయ స్థాయి కరాటే పోటీలు నిర్వహించగా 21 రాష్ట్రాలకు చెందిన 800 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో జగిత్యాల ఒకినావా మార్షల్ ఆర్ట్ అకాడమీ కి చెందిన క్రీడాకారులు పాల్గొని 8 పథకాలు సాధించారని జగిత్యాల జిల్లా స్పోర్ట్స్ కరాటే అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస్ తెలిపారు.కె. చైతన్య జూనియర్స్ కుమితే (ఫైట్) విభాగంలో బంగారు పథకం, బి. సామిత్ రాజ్ వెండి పథకం సాధించగా సి హెచ్. శ్రీనిధి కుమితే ( ఫైట్ ) విభాగంలో బంగారు పథకం, కటా విభాగంలో కాంస్య పథకం, కె. రిషిక కుమితే ( ఫైట్ ) విభాగంలో వెండి పథకం కటా విభాగంలో కాంస్య పథకం ఎం. లాస్యశ్రీ అండర్ -14 ఇయర్స్ కుమితే ( ఫైట్ ) లో కాంస్య పథకం, కటా లో కాంస్య పథకం సాధించారని అన్నారు. పథకాలు సాధించిన విద్యార్థులను ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ చీఫ్ ఆఫీసియల్ వసంత్ కుమార్, సీనియర్ కరాటే మాస్టర్ మర్రిపెల్లి లింగయ్య ఆనంతుల కాంతారావు తదితరులు అభినందించారు.



# అధికారమే లక్ష్యంగా..పావులు కదిపిన పార్టీలు

- గ్రామశాఖ కు రాజీనామా
- ఉపసర్పంచ్ పదవికి ఉత్సాహంగా.?
- రాజీనామా లేకతో రాజకీయాల్లో కొత్తమలుపు

**మల్లాపూర్ డిసెంబర్ 02,ప్రజాజ్యోతి:** మల్లాపూర్ మండలంలోని కుస్తాపూర్ గ్రామ రాజకీయాల్లో ఉపసర్పంచ్ పదవి మరోమారు కీలకంగా మారింది. సర్పంచ్ స్థానంతో పాటు గ్రామ పాలనలో అత్యంత ప్రభావం చూపే ఉపసర్పంచ్ పోస్టును దృష్టిలో పెట్టుకుని నేతలు వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నట్టు గ్రామస్థులు వ్యాఖ్యానిస్తున్నారు.స్థానిక సంస్థల ఎన్నికల దగ్గర పడడంతో బీఆర్ఎస్ గ్రామశాఖలో కీలక పాత్ర పోషిస్తున్న ఒక నాయకుడు తన పదవి నుండి తప్పుకుంటున్నట్టు మండల అధ్యక్షుడికి వినతిపత్రం సమర్పించడం గ్రామ రాజకీయాల్లో కొత్త చర్చలకు దారి తీసింది.సర్పంచ్ అభ్యర్థి ఎంపికపై పార్టీ కేడర్‌లో ఇప్పటికే నెలకొన్న అసంతృప్తి మధ్య ఈ రాజీనామా ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుంది.ఉపసర్పంచ్ పదవి కోసం గ్రామంలో నెలకొన్న రాజకీయ సమీకరణాలు,ఎవరికి ఈ బాధ్యత దక్కుతుంది?,ఎవరి మాట బరువెక్కుతుంది? అనే ప్రశ్నలతో పరిస్థితి వేడెక్కుతోంది.ఈ నేపథ్యంలో రాజీనామా వెనుక అంతర్గత ఒత్తిడులున్నాయా? లేక భవిష్యత్ రాజకీయ వ్యూహమా? అనేది గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉపసర్పంచ్ పాత్ర మరింత కీలకమవుతుందని భావిస్తున్న వేళ,ఈ పరిణామంతో గ్రామశాఖలోని బీఆర్ఎస్ శ్రేణులు మరోసారి ఆలోచనలో పడిపోయారు.

**బీజేపీ,బీఆర్ఎస్ పొత్తు..గ్రామ రాజకీయాల్లో కలకలం..**

**- ఉపసర్పంచ్ పదవి కొసమేనా..?**

బీజేపీ,బీఆర్ఎస్ కలిసి సర్పంచ్ అభ్యర్థిని బలపరిచారని ఒక ప్రముఖ నేత ప్రకటించడంతో గ్రామ రాజకీయాల్లో అనూహ్యపరిణామా పరిస్థితి నెలకొంది.గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ కోసం రాత్రింబవళ్లు కష్టపడ్డ బీఆర్ఎస్ కార్యకర్తలు ఇప్పుడు బీజేపీ క్యాడర్‌తో ఎలా పని చేయాలో తారుమరై గందరగోళంలో పడిపోయారు.గ్రామశాఖల్లో బీఆర్ఎస్ పరిస్థితి బలహీనమైందా? అనే సందేహాలను రేకెత్తించింది.ఇక బీజేపీ ఒత్తిడితో ఉపసర్పంచ్ అభ్యర్థి ఎంపికపై అసంతృప్తి వ్యక్తం చేసిన గ్రామశాఖ అధ్యక్షుడు తన పదవిని వదిలినట్టు సమాచారం.ఈ పరిణామంతో గ్రామ రాజకీయాలు మరింత ఉత్కంఠకర స్థితికి చేరుకున్నాయి.

# గట్టమ్మ దేవాలయం వద్ద భక్తులు ఇబ్బంది పడకూడదు

- ట్రాఫిక్ నియంత్రణకు ముందస్తు చర్యలు- రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలి
- ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకాన్

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం మహాజాతర కోసం వచ్చే భక్తులు ముందుగా జాకారం సమీపంలోని గట్టమ్మ దేవాలయాన్ని సందర్శించుకుంటారని,ఆ సమయంలో భక్తులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు గాను,ట్రాఫిక్ నియంత్రణకు వీలుగా ఏర్పాట్లు చేయాలని ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకాన్ అన్నారు. నూతన రహదారుల ఏర్పాట్ల విషయమై,రోడ్డు విస్తరణ పనుల విషయమై సంబంధిత అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..ట్రాఫిక్ నియంత్రణ కోసం ముందస్తు చర్యలు తీసుకోవాలని,వివిధ శాఖల అధికారులతో కలిసి సమన్వయం చేసుకుంటూ త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ములుగు డిఎస్పి



రవీందర్,ములుగు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శంకర్, ములుగు సిఐ సురేష్,ఎస్సై ములుగు వెంకటేశ్వరరావు ఉన్నారు.

# బజ్జుతండ సర్పంచ్ రేసులో జాటోత్ రవియువతలో నూతన ఉత్తేజం




**నల్లబెల్లి/ డిసెంబర్ 2( ప్రజా జ్యోతి ):** నల్లబెల్లి మండలం బజ్జుతండ గ్రామంలోని ప్రతిభావంతుడైన చదువుకున్న యువకుడు జాటోత్ రవి (ఎంటెక్ ఎంబీఏ ) సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేయడంతో గ్రామంలో రాజకీయ వాతావరణం కాసేపట్లో కదిలిపోయింది. ఉన్నత విద్యను సాధించిన రవి గ్రామాభివృద్ధి సంకల్పంతో ప్రజా సేవ రంగంలోకి అడుగుపెట్టడం యువతకు ఆదర్శంగా నిలిచింది.గ్రామానికి సేవ చేయాలన్న తపనతో ముందుకొచ్చిన రవిని గ్రామస్థులు హర్షంతో ఆహ్వానించారు. పరిపాలనలో పారదర్శకత, అభివృద్ధిలో వేగం, సాంకేతికత వినియోగం ఇవే తన ప్రధాన లక్ష్యాలని రవి ప్రకటించటం యువతలో ఉత్తేజం కలిగించింది. గ్రామ పెద్దలు కూడా యువ నాయకత్వం వల్ల బజ్జుతండ కొత్త దిశగా సాగుతుందన్న నమ్మకం వ్యక్తం చేశారు.నామినేషన్ సమయంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత రవికి ఏకగ్రీవ మద్దతు తెలిపారు. గ్రామంలో సోషియల్ వెల్ఫేర్, విద్యా అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్టు రవి స్పష్టం చేశారు.మార్పు కోసం మేము సిద్ధం. రవిలో ఆ మార్పు కనిపిస్తోంది అంటూ ప్రజలు తమ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. రవి నామినేషన్‌తో బజ్జుతండలో ఎన్నికల రసరమ్యం మరింత రసవత్తరంగా మారింది.

# జగిత్యాలలో బ్రెయిన్ ఆపరేషన్ సక్సెస్

**జగిత్యాల ఆక్సిజన్ హాస్పిటల్ లో బ్రెయిన్ శస్త్ర చికిత్సవిజయవంతం**



**జగిత్యాల అర్బన్, డిసెంబర్02, ప్రజాజ్యోతి**

జగిత్యాల పట్టణంలోని ఆక్సిజన్ హాస్పిటల్ ఎమర్జెన్సీ బ్రెయిన్ శస్త్ర చికిత్స జరిగి పేషెంట్ పూర్తిగా కోరుకున్నట్లు వైద్యులు తెలిపారు. నవంబర్ 16వ తేదీన అపస్మారక స్థితిలో ఉన్న చలిగల్ గ్రామానికి చెందిన పేషెంట్ జగిత్యాల ఆక్సిజన్ ఆస్పత్రిలో అడ్మిట్ కాగా వైద్య పరీక్షల అనంతరం సెరేబెల్లర్ హేమరేజ్ (మెదడులో రక్తస్రావం గడ్డ కట్టడం)తో బాధపడుతున్నట్లు డాక్టర్లు నిర్ధారించారు.ఎమర్జెన్సీ కేస్ కావడంతో కరీంనగర్ కు చెందిన న్యూరో సర్జన్ డాక్టర్ హనుమా నాయక్, అనస్థీషియా స్పెషలిస్ట్ డాక్టర్ సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో బ్రెయిన్ శస్త్ర చికిత్స నిర్వహించారు. నాలుగు రోజులు వెంటిలేటర్ పై ఉన్న పేషెంట్ పూర్తిగా కోల్కున్నట్లు వైద్యులు తెలిపారు.ఈ సందర్భంగా అనస్తీసియా స్పెషలిస్ట్ డాక్టర్ సంతోష్ రెడ్డి మాట్లాడుతూ మూడు గంటల పాటు చేసిన ఆపరేషన్ సక్సెస్ అయినట్లు తెలిపారు. ఇలాంటి క్రిటికల్ కేసుల్లో రికవరీ శాతం చాలా తక్కువగా ఉంటుందని అయితే తమ హాస్పిటల్లో ఆపరేషన్ జరిగి పేషెంట్ విజయవంతంగా రికవరీ అవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**జగిత్యాలరూరల్, డిసెంబర్02, ప్రజాజ్యోతి**

జగిత్యాల పట్టణ లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో 2025 డిసెంబర్ 02 మంగళవారం రోజున పొలాస గ్రామం స్థానిక రైతు సంఘం లో ఉచిత నేత్ర వైద్య శిబిరంను రేకుర్తి హాస్పిటల్ కరీంనగర్ వారు సంయుక్తంగా నిర్వహించగా పొలాస మరియు పరిసర గ్రామాల నుంచి 88 మంది హాజరు కాగా డాక్టర్ వారిని పరీక్షించి 43 మంది ఆపరేషన్ అవసరం ఉండగా అవసరం ఉన్న వారిని గుర్తించి వారిని ఉచిత రవాణా ద్వారా రేకుర్తి హాస్పిటల్ కు పంపడం జరిగింది ఈ ఆపరేషన్ ను 2025 డిసెంబర్03 ఉదయం నిర్వహించి మరుసటి రోజున పొలాస గ్రామం నందు చేర్చగలమని తెలిపారు ఈ కార్యక్రమంలో జగిత్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు వడ్లగట్ట శంకర్, ప్రధాన కార్యదర్శి గుండేటి గంగాధర్, కోశాధికారి సామల్ల శ్రీహరి, డిసి తాటిపాముల వినోద్ కుమార్, చార్టెర్ ప్రెసిడెంట్ శ్రీరాములు సుదర్శన్ లయన్ సభ్యులు చిలుక రాజన్న, మానపురి శ్రీనివాస్, పొన్నగంటి సతీష్, కే మధుకర్, మేళ్ళ గంగరాజం ఎడ్ల రవి (మెడికల్), జయరాం సురేష్ గ్రామ యువజన కమిటీ సభ్యులు

